# అహ్మాదియ్యత్ సందేశము

రచన

హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్
ఖలీఫతుల్ మసీహిస్సాని (రజి)
(అహ్మదియ్య సంఘ ద్వితీయ ఖలీఫా)

☼

అనువాదము

షేఖ్ ఇబ్రాహీమ్ నాసిర్ బి.ఎ., బి.ఎడ్.

☼

ప్రచురణ
నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్
జిల్లా: గుర్దాస్‌పూర్–పంజాబ్

احمدیت کا پیغام

# Ahmadiyyat ka Paigham

Urdu By
Hazrat Mirza Basheeruddin Mahmud Ahmad
Khalifatul Masih Sani[rz]

Ahmadiyyat Sandeshamu
(Telugu)

Telugu Translation By
Sk. Ibrahim Nasir B.A., B.ed.

First Edition : 1998
Copies : 5000
2nd Edition : 2019
Copies : 1000

Published by : Nazarat Nashr-o-Isha'at,
Sadr Anjuman Ahmadiyya Qadian
Dist: Gurdaspur, Punjab, India,143516

Printed at : Fazl-e-Umar Printing Press Qadian

ఇతర వివరములకు సంప్రదించగలరు
www.alislam.org
www.ahmadiyyamuslimjamaat.in
Toll Free No: 1800-103-2131

# విషయ సూచిక


| క్ర.సం | విషయములు | పుట |
|---|---|---|
| 1. | ముందుమాట | V |
| 2. | అహ్మదియ్యత్ సందేశము | 1 |
| 3. | అహ్మదియ్యత్ నవీన ధర్మమేమి కాదు | 1 |
| 4. | అహ్మదీయుల గురించి గల కొన్ని అపోహల నివారణ | 7 |
| 5. | ఖత్మె నుబువ్వత్ గురించి అహ్మదీయుల విశ్వాసము | 7 |
| 6. | పవిత్ర ఖుర్ఆన్ | 8 |
| 7. | దేవదూతల గురించి అహ్మదీయుల విశ్వాసము | 9 |
| 8. | మోక్షము గురించి అహ్మదీయుల విశ్వాసము | 11 |
| 9. | హదీస్‌ల గురించి అహ్మదీయుల విశ్వాసము | 13 |
| 10. | తఖ్దీర్ గురించి అహ్మదీయుల విశ్వాసము | 15 |
| 11. | జిహాద్ గురించి అహ్మదీయుల విశ్వాసము | 16 |
| 12. | క్రొత్త సంఘ స్థాపనకు గల కారణము | 18 |
| 13. | అహ్మదియ్య జమాఅత్ కార్యనిర్వహణ ప్రణాళిక | 25 |
| 14. | అహ్మదీయుల కొరకు వేరే వ్యవస్థ అవశ్యకత | 27 |
| 15. | ఉపదేశము పొందు (బైఅత్) ప్రతిజ్ఞ పత్రము | 47 |
| 16. | అహ్మదియ సంఘములో ప్రవేశించుటకు<br>పది బైఅత్ నిబంధనలు | 49 |

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

# ముందుమాట

అహ్మదియ్య జమాఅత్ ఒక క్రొత్త ధర్మమని, వారి కలిమ వేరని, వారు ఖత్మె నుబువ్వత్‌ను నిరాకరింతురని, హ॥జత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సమానంగా అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు ప్రవక్తృత్వ ప్రకటన చేశారని, ముక్తి, దేవదూతలు, జిహాద్ (మంచి చెడు), తఖ్దీర్, హదీసుల గురించి వారి నమ్మకాలు వేరేనని అహ్మదియ్య జమాఅత్ వ్యతిరేకులు అహ్మదీయుల గురించి వివిధ అపనిందలు, ఆరోపణలు మొదటి నుండి చేయుచు సాధారణ ముస్లిములను తప్పుదోవ పట్టించుచున్నారు. వాస్తవానికి వీటిలోని ఏ ఒక్కటి కూడ సరియైనది కాదు. అహ్మదియ్య జమాఅత్ స్థాపకులైన హ॥జత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం ఆంహ॥జత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు నిజమైన దాసులు, సేవకులు. వారు స్థాపించిన జమాఅత్ స్వచ్ఛమైన ఇస్లాంనకు ప్రతీక. ఇస్లాం వైభవము, ప్రపంచవ్యాప్త విజయమునకు ఈ సంస్థ నిర్విరామంగా కృషి చేయుచున్నది. అహ్మదియ్య జమాఅత్ వ్యతిరేకుల సందేహాలకు స్పష్టమైన సమాధానాలు అహ్మదియ్య సంఘం రెండవ ఖలీఫా హ॥జత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ అల్ ముస్లిహ్ అల్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు 27 అక్టోబర్

1948 తేదీన ఇచ్చి వున్నారు. నిర్మల మనసు, సత్య స్వభావము గల ముస్లిములు, సత్యాన్వేషులు ఈ పుస్తక పఠణముతో అహ్మదియ్యా జమాఅత్ స్థాపన ఉద్దేశములు, లక్ష్యములను అర్థము చేసుకోగలరు. ఈ పుస్తకము ద్వారా సత్య స్వభావికులకు మార్గదర్శనము లభించేటట్లు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

దీనిని తెలుగు భాషలో గౌ॥ షేఖ్ ఇబ్రాహీమ్ నాసిర్ నవాబుపేట గారు అనువదించిరి. ఈ ద్వితీయ ముద్రణ సందర్భమున గౌ॥ హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్, గౌ॥ ముహమ్మద్ అక్బర్ కొండూరు గారలు పునఃపరిశీలించి, ప్రూఫ్ రీడింగ్ చేసిరి. అల్లాహ్ తఆలా వారందరికి సత్ఫలితములు నొసంగు గాక! ఆమీన్.

ఇట్లు
*హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్*
నాజిర్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్

اَعُوْذُ بِاللّٰہِ مِنَ الشَّیْطٰنِ الرَّجِیْمِ

بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ          نَحْمَدُہٗ وَ نُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ

# అహ్మదియ్యత్ సందేశము

అహ్మదియ్యత్ అనగానేమి ? దీని స్థాపన కవసరమేమి ? తెలిసిన వారి, తెలియని వారి హృదయాలలో పుట్టు ప్రశ్న ఇది. తెలిసిన వారి అధ్యయనము గాఢముగా వుండును. తెలియని వారి ప్రశ్నలు పైపైకి వుండును. తెలియని కారణము వలన వారు తమ ఊహగానాలు, ఇతరుల మాటలు విని కట్టు కథలను నమ్మువారిని గురించి వారి ఊహలు తప్పని తెలియజేయుటకు కొన్ని విషయములు తెలుపగోరితిని.

## అహ్మదియ్యత్ నవీన ధర్మమేమి కాదు

తెలియని వారు అజ్ఞానము వలన అహ్మదీయులు

لَآ اِلٰہَ اِلَّا اللّٰہُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰہِ

"లా ఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదుర్రసూలుల్లాహి"

కలిమాను నమ్మరని, అహ్మదియ్యత్ ఒక క్రొత్త ధర్మమని ఊహింతురు. వీరు ఇతరుల మాటలు విని లేక తమ ఊహలకు దాసులై అహ్మదియ్యత్ ఒక క్రొత్త ధర్మమని భావింతురు. ప్రతి ధర్మమునకు ఒక కలిమ అవసరము

కనుక అహ్మదీయుల కలిమ కూడ క్రొత్తదేనని భావింతురు. కాని అహ్మదియ్యత్ క్రొత్తది కాదు, ఒక ధర్మమునకు కలిమ అవసరము లేనే లేదు. కలిమ ఇస్లాం ధర్మము తప్ప మరే ధర్మమునకు లేదని తెలుపు చున్నాను. ఇస్లాం ధర్మము ఇతర గ్రంథముల కంటె గొప్ప ధర్మము, ప్రవక్త అంతర్జాతీయ విషయములలో గొప్పదైనట్లే కలిమ విషయమునందు కూడ గొప్పది, ఉన్నతమైనది. ఇతర ధర్మముల వద్ద గ్రంథములు గలవు. కాని అల్లాహ్ వాక్కులు ముస్లిములకు తప్ప మరెవ్వరికి లభించలేదు. గ్రంథమనగా దానిలోని విషయము, కర్తవ్య, ఆదేశాలు అని అర్థము, గాని గ్రంథపు ప్రతి పదము అల్లాహ్ వైపునుండి గలదను భావము రాదు. అయినను ఇస్లాం పవిత్ర గ్రంథపు పేరు "అల్లాహ్ మాటలు" అని పెట్టబడినది. అనగా దీని ప్రతి ఒక్క పదము అల్లాహ్ నుడివినదే. దీని విధముగనే హజ్రత్ మోసెస్ గ్రంథముండెను. హజ్రత్ ఏసు ప్రవేశపెట్టు బోధ కూడ అల్లాహ్ వైపు నుండె వుండెను కాని అల్లాహ్ వాడిన పదములలో లేకుండెను. పవిత్ర గ్రంథములు తౌరాత్, బైబిల్, ఖుర్ఆన్‌ను శ్రద్ధగా చదివిన వాడు పది నిముషములలో బైబిల్, తౌరాత్ విషయములు అల్లాహ్ వైపువే కాని వాటి పదములు అల్లాహ్‌వి కావని గ్రహించును. పవిత్ర ఖుర్ఆన్ విషయములే కాదు పదములు కూడా అల్లాహ్ వైపు నుండి వచ్చినవేనని గ్రహించ గలడు. పవిత్ర ఖుర్ఆన్, తౌరాత్, బైబిల్‌ను విశ్వసించని ఒక వ్యక్తి ఈ మూడింటిని చదివినచో వెంటనే తౌరాత్, బైబిల్‌ను నమ్మువారు ఈ సందేశము అల్లాహ్‌దే కాని వీటి ప్రతి పదము అల్లాహ్‌ది కాదని భావింతురని నిర్ణయించ గలడు, కాని పవిత్ర ఖుర్ఆన్‌ను విశ్వసించు వాడు సందేశమే కాదు దాని ప్రతి పదము అల్లాహ్ మాటలేనని నమ్మునని చెప్పక మానడు. కనుకనే పవిత్ర ఖుర్ఆన్ తన నామమును

"కితాబుల్లాహ్" అని "కలాముల్లాహ్" అని పెట్టినది. కాని తౌరాత్ గాని, బైబిల్ గాని తమ పేర్లు "కలాముల్లాహ్" అనలేదు అనగా ఇతర ధార్మిక గ్రంథములు అల్లాహ్ గ్రంథములే కాని అల్లాహ్ వాక్కులు గావు గాని ముస్లిముల గ్రంథం "కితాబుల్లాహ్", కలాముల్లాహ్" కూడ. కనుక ముస్లిములు ఇతర ధార్మికుల కంటె గొప్పవారు, ఉన్నతులు.

సర్వధర్మములు ప్రవక్తల ద్వారానే ప్రారంభమైనవి కాని ధార్మిక వివేకములన్నియు తెలుపు ప్రవక్తను ఏ ధర్మము కూడ ప్రవేశపెట్టలేదు. మానవులు వాటిని ఉపయోగించు రీతిలో కూడ అవి లేవు. అన్నిటిలో దగ్గరి ధర్మమైన క్రైస్తవ ధర్మము మసీహ్‌ను అల్లాహ్ కుమారునిగా నిర్ణయించి దాని మార్గము నందు మానవుడు నడువలేని విధముగా చేసినది. కారణము మానవుడు అల్లాహ్ కానేరదు. తౌరాత్ మోసెస్‌ను మార్గదర్శకుని గా ప్రకటించదు. తౌరాత్ గాని, బైబిల్ గాని హజ్రత్ మోసెస్ అలైహిస్సలాం, హజ్రత్ ఏసు అలైహిస్సలాంను ధార్మిక వివేకముల అనుచరణ కర్తలుగా ఘోషించవు. కాని పవిత్ర ఖుర్ఆన్ హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి ఇట్లనెను.

وَيُعَلِّمُكُمُ الْكِتَابَ وَالْحِكْمَةَ

(అల్ బఖరహ్ 2:152)

అనగా ఈ ప్రవక్త మీకు అల్లాహ్ ఆదేశములు వాటి వివేకములను తెలుపును కనుక ఇస్లాం ప్రవక్త ప్రపంచమునకు ఆదర్శము, బలవంతముగా ఆదేశాలను రుద్దరు తమ విశ్వాసమును గట్టి పరుచుటకు ఆదేశించును. వాటిలో జాతి, సంఘము మిగిలిన మానవులకు లాభాలు గలవని చూపును. తమ బోధలో కూడా ఇస్లాం ఇతర ధర్మముల కంటె ఉత్తమ మైనది. ఇస్లాం బోధలు బీదలకు, ధనికులకు, స్త్రీ, పురుషులకు,

అధికారులకు, ప్రజలకు, భార్య భర్తలకు, కూలీలకు, తల్లిదండ్రులు, సంతానమునకు, ఇరుగు పొరుగు వారికి, ప్రయాణికులకు అందరి కొరకు తృప్తి, శాంతికి, ప్రగతికి మూలములైనవి. మానవులలో నుండి వర్గమును విస్మరించదు. అది గడిచిన, రాబోవు జాతులకు మార్గదర్శకము, అంతర్యామి సృష్టికర్త అల్లాహ్ దృష్టి రాళ్ళ కింద దాగిన అణువులను, ఆకాశము నందు, ప్రకాశించు నక్షత్రములను కూడ విడువదో అలాగే ముస్లిముల ధార్మిక బోధ అతి బీదల, అతి బలహీనుల అవసరాలను తీర్చును, ధనికుల, బలవంతుల అవసరాలను కూడ పూర్తి చేయును. ఇస్లాం కేవలము గడిచిన ధర్మముల నకలు గాదు. అది ధర్మ గొలుసునకు తుదిమెట్టు. అధ్యాత్మిక శాసనమునకు సూర్యుని వలె గలదు. దీనిని ఇతర ధర్మములతో పోల్చుట సరియైనది కాదు. ధర్మములన్నియు నిస్సందేహముగా ధర్మములే కాని సమానములు కావు. బొగ్గు, వజ్రము కార్బన్‌లో గలవు గాని బొగ్గు బొగ్గే, వజ్రము వజ్రమే. అదే విధముగా రాయి అనగా రాళ్ళు, పాల రాళ్ళు రెండింటికి ఉపయోగబడును గాని రాయి రాయె, పాలరాయి పాలరాయె. ఇస్లాంలో కలిమ గలదు కనుక ఇతర ధర్మముల యందు కూడ కలిమ వుండవచ్చునని భావించుట అజ్ఞానమే. పవిత్ర ఖుర్‌ఆన్‌ను శ్రద్ధతో చదువని ఫలితముగనే కొందరు

لَآ اِلٰهَ اِلَّا اللّٰهُ اِبْرَاهِيْمُ خَلِيْلُ اللّٰهِ

"లాఇలాహ ఇల్లల్లాహు ఇబ్రాహీము ఖలీలుల్లాహి" అని,

لَآ اِلٰهَ اِلَّا اللّٰهُ مُوْسٰى كَلِيْمُ اللّٰهِ

"లాఇలాహ ఇల్లల్లాహు మూసా కలీముల్లాహ్" అని,

لَآ اِلٰهَ اِلَّا اللّٰهُ عِيْسٰى رُوْحُ اللّٰه

"లాఇలాహ ఇల్లల్లాహు ఈసా రూహుల్లాహి" అని

అన్యాయము చేసి వున్నారు. నిజానికి తౌరాత్, బైబిలు క్రైస్తవ లిటరేచర్‌లో ఈ కలిమా రూపు రేఖలు కూడ లేవు. ముస్లిములలో ఇప్పుడు వేల లోపాలు పుట్టినవి. కాని వారు తమ కలిమాను విస్మరించారా? క్రైస్తవులు, యూదులు వారి వారి కలిమాలను విస్మరించిరనుట సాధ్యమా? వారు తమ తమ కలిమాను మరిచినప్పుడు, వారి గ్రంథములలో అవి లేనప్పుడు ముస్లిములకు ఈ కలిమాలు తెలిపినదెవరు? నిజానికి ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తప్ప మరొక ప్రవక్తకు కలిమా లేదు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రత్యేకతలలో ఇదొక ప్రత్యేకత. మరే ప్రవక్తకు కలిమా లభించలేదు. కారణము కలిమాలో ప్రవక్తృత్వ నమ్మకము ను అల్లాహ్ నమ్మకముతో కలిపి వేయబడినది. అల్లాహ్‌ను నమ్ముట శాశ్వత నమ్మకము. ఇది చెరగనిది. పూర్వపు ప్రవక్తల ప్రవక్తృత్వము ఒక నియమిత కాలము వరకే వుండేది. అందు వలన అల్లాహ్ తమ నామమును ఏ ప్రవక్తతో కలిపి ప్రకటించలేదు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వము అంతిమ దినము వరకు వుండినదై, వారి కాలము అంతము కానిదై వుండెను. కనుక అల్లాహ్ వారి ప్రతక్తృత్వము వారి నామమును తమ కలిమాతో కలిపి ప్రకటించెను.

لَآ اِلٰهَ اِلَّا اللّٰهُ

(లాఇలాహ ఇల్లల్లాహు)

ఎప్పుడు చెరగదని, అదే విధముగా

مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ

(ముహమ్మదుర్రసూలుల్లాహి )

కూడ చెరగదని ప్రపంచమునకు తెలుపవలయునని అల్లాహ్ ఇట్లు చేసెను. యూదులు గాని, క్రైస్తవులు గాని, సాబినులు గాని, మోసెస్, యేసు,

ఇబ్రాహీమ్ కలిమా కలదని అనరు. కాని ఒక ముస్లిం, ఒక ప్రవక్త ప్రత్యేక కలిమా, అతని ప్రవక్తకు అల్లాహ్ కలిమనిచ్చి ఉన్నతునిగా చేసి వుండెను. అతని కలిమా ద్వారా ఇతర జాతుల కంటే ఉత్తమునిగా చేసి వుండెను. అతడు విశాల హృదయముతో తమ ప్రవక్త ఉత్తమ స్థానమును ఇతర ప్రవక్తలలో పంచి పెట్టుటకు స్థిరమగును. ఇది విచిత్ర విషయము గాదా? ఆ ప్రవక్తల అనుచరులు ఎట్టి కలిమాను సూచించరు. కాని వీరు వారి వైపు నుండి కలిమాను సూచింతురు. ఇది ఆశ్చర్యము గాదా?

ధర్మమునకు కలిమా తప్పనిసరి కాదు. తప్పనిసరియైనను అహ్మదియ్యత్ కలిమా మరొకటి వుండేది కాదు. ఎందుకనగా అహ్మదియ్యా జమాఅత్ క్రొత్త ధర్మము గాదు. అహ్మదియ్యత్ కేవలము ఇస్లాం నామమే. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచమునకు చాటి చెప్పిన కలిమాయె అహ్మదియ్యత్ కలిమా అని విశ్వసించును. అది

لَآ اِلٰهَ اِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ

"లాఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదురసూలుల్లాహి".

ఈ ప్రపంచమునకు పుట్టించిన వాడొకడు గలడని, అతనికి భాగస్వాము లెవ్వరు లేరని, అతడు అనంత అధికారములు గల వాడని, అతడే ప్రభువని, దయామయుడని, పరమకారుణ్యమూర్తి అని, అంతిమ దినమునకు అతడే అధికారి అని, పవిత్ర ఖుర్ఆన్ యందు వివరించిన గుణములన్ని అతని యందు గలవని అహ్మదీయులు విశ్వసింతురు. ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ రసూలుల్లాహ్ అల్లాహ్ ప్రవక్త అని, అంతిమ శాసనము వారిపై అవతరించెనని మా విశ్వాసము. అరబ్బులకు, ఇతరులకు, తెల్లవారికి, నల్లవారికి, సర్వ జాతులకు, సర్వ తరాలకు వారు ప్రవక్తగా అవతరించిరని, వారి ప్రవక్తృత్వము భూమి

పుట్టినప్పటి నుండి భూమిపై మానవులు జీవించి వున్నంత వరకు వ్యాపించి వున్నదని, వారి బోధ ప్రతి వారికి అనుకరణీయమని, వారి సందేశము అందిన తర్వాత కూడ విశ్వసించనిచో అల్లాహ్ శిక్షను పొందనివాడు లేడని, వారిని విశ్వసించనిదే ముక్తి లేదని, వారిని నమ్మనిదే పరిశుద్ధత, పవిత్రత సుగుణములెవ్వరు పొందలేరని మా విశ్వాసము.

## అహ్మదీయుల గురించి గల కొన్ని అపోహల నివారణ

## ఖత్మె నుబువ్వత్ గురించి అహ్మదీయుల విశ్వాసము

తెలియని వారు కొందరు అహ్మదీయులు ఖత్మె నుబువ్వత్‌ను విశ్వసించరని, రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్న బియ్యీన్ అని నమ్మరని భావింతురు. ఇది కేవలము తెలియక, అజ్ఞానము వలన ఆడుమాటలే. అహ్మదీయులు తమను ముస్లిములమని చెప్పుచు ఇస్లామ్ కలిమాను నమ్ముదురు. వారు ఖత్మె నుబువ్వత్‌ను నివారించుట రసూలె కరీంను ఖాతమున్నబియ్యీన్ అని నమ్మక పోవడము సాధ్యమా? పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ స్పష్టముగా ఇట్లు వివరించి వున్నాడు.

مَا كَانَ مُحَمَّدٌ اَبَآ اَحَدٍ مِّنْ رِّجَالِكُمْ وَلٰكِنْ رَّسُوْلَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ

(అల్ అహ్‌జాబ్ 33:41)

అనగా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీలో

ఎవరికి తండ్రి కారు, ముందు కూడ కారు, కాని అల్లాహ్ ప్రవక్త "ఖాతమున్నబియ్యీన్" ఖుర్ఆన్‌ను నమ్మువాడు ఈ సూక్తిని నిరాకరించుట సాధ్యమా? కనుక అహ్మదీయులు "నవూజుబిల్లాహ్" రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ అని నమ్మరనుట శుద్ధ తప్పు. అహ్మదీయులు ఇప్పటి ముస్లిములు చేయు ఈ సూక్తి అనువాదముతో ఏకీభవించరు. వారి భావము పవిత్ర ఖుర్ఆన్ సూక్తితో సరిపోదు కూడ. అదియును గాక ఈ భావముతో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి, అంతస్థు పెరగదు. అరబ్బి భాష నిఘంటువు ప్రకారము అహ్మదీయులు ఈ సూక్తిని విశ్వసింతురు. ఈ భావనను హజ్రత్ ఆయిషా సిద్ధీఖ రజియల్లాహు తఆలా అన్‌హా, హజ్రత్ అలీ రజియల్లాహు తఆలా అన్‌హు, ఇతర సహాబాలు (అనుచరులు) బలపరిచిరి. ఫలితముగా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి గౌరవము పెరుగును. సర్వ మానవులపై వారి గొప్పదనము ప్రకటితమగును. అహ్మదీయులు ఖత్మె నుబువ్వత్‌ను నిరాకరించరు కాని ప్రస్తుత భాషాంతరీ కరణమును వ్యాఖ్యా దోషమును నిరాకరింతురు. ఖత్మె నుబువ్వత్ నిరాకరణ అవిశ్వాస కారణము. అల్లాహ్ అనుగ్రహముతో అహ్మదీయులు ముస్లిములే. ఇస్లామ్ మార్గమే ముక్తికి ఏకైక మార్గమని వారు విశ్వసింతురు.

## పవిత్ర ఖుర్ఆన్

అహ్మదీయులు పూర్తి ఖుర్ఆన్‌ను నమ్మక కొన్ని భాగాలను మాత్రము నమ్ముదురని అపోహ కూడ గలదు. కోయెటా ప్రయాణము నందు అనేకులు నన్ను కలిసి "అహ్మదీయులు పూర్తి ఖుర్ఆన్‌ను నమ్మరని మౌల్వీలు మాకు తెలిపిరి." అని చెప్పిరి. కేవలము ఇది అహ్మదియ్యత్

శత్రువులు అహ్మదియ్యత్ వ్యతిరేకతతో మోపిన నింద. పవిత్ర ఖుర్ఆన్ మార్పు లేనిది, ఎప్పుడూ రద్దు కానిదని అహ్మదియ్యత్ నిర్ణయము. పవిత్ర ఖుర్ఆన్ నందలి మొదటి అక్షరము మొదలు కొని అంతిమ అక్షరము వరకు అల్లాహ్ వైపు నుండి అవతరించినదని, అనుకరణీయమైనదని అహ్మదియ్య జమాఅత్ నమ్మకము.

## దేవదూతల గురించి అహ్మదీయుల విశ్వాసము

అహ్మదీయులు దేవదూతలను, షైతాన్‌ను విశ్వసించరని అజ్ఞానులు అపోహ పడుదురు. దేవదూతల, షైతాన్ వాఖ్య పవిత్ర ఖుర్ఆన్‌లో గలదు. పవిత్ర ఖుంఆన్‌ను నమ్ముచు దాని యందు గల విషయములను నిరాకరించుట సాధ్యమా? దైవానుగ్రహముతో మేము దేవదూతలను నమ్మకడే కాదు, పవిత్ర ఖుర్ఆన్ సహాయమున వారితో సంబంధమేర్పడగలదని, ఆధ్యాత్మిక జ్ఞానము పొందగలమని నమ్ముదుము. స్వయముగా నేను అనేక విషయముల జ్ఞానమును దేవదూతలతో నేర్చితిని. ఫాతిహా అధ్యాయములోని వ్యాఖ్య ఒక దేవదూత నాకు తెలిపినప్పటి నుండి ఫాతిహా అధ్యాయపు నిగూడార్థములు నాపై వ్యక్తమైనవి. ఆధ్యాత్మిక జ్ఞానము నందు ఏ ధర్మమునకు చెందిన వాడైనను తమ గ్రంథము నుండి వాఖ్యానించిన దానిని నేనొక ఈ ఫాతిహా అధ్యాయ సహాయముతో దైవానుగ్రహముతో వ్యాఖ్యానించగలను. దాని కంటే ఎన్నో రెట్లు ఎక్కువ వ్రాయగలనని నేను ప్రపంచమునకు తెలిపివున్నాను. కాని ఈ చాలెంజ్ నెదుర్కొను సాహసమెవరు ఇంత వరకు చేయరైరి. సృష్టికర్త, అల్లాహ్ సందేశ నిర్ధారణ, ప్రవక్తృత్వపు అవసరము, సంపూర్ణ శాసనములు, మానవుల వలన వాటి అవసరము, ప్రార్థన భాగ్యము, న్యాయనిర్ణయ

దినము, స్వర్గము, నరకము మొదలగు విషయాల జ్ఞానము ఈ ఒక్క ఫాతిహా అధ్యాయము సహాయమున పొందవచ్చును. దేవదూతల నిరాకరణ ప్రశ్నే లేదు. అహ్మదీయులు దేవదూతలతో లాభము పొందుదురు. షైతాన్ విషయానికొచ్చినచో షైతాన్ ఒక దుష్టశక్తి. దీనిని నమ్ము ప్రశ్న పుట్టదు. దీని జ్ఞానము పవిత్ర ఖుర్ఆన్ ద్వారా మనకు తెలిసినది. షైతాన్ గలదని మేము స్వీకరింతుము. షైతాన్‌ను బలహీనపరచు, దానిని రూపుమాపు బాధ్యత అల్లాహ్ మాకప్పగించి వున్నాడని కూడా మేము భావింతుము. స్వప్నమందు నేను షైతాన్‌ను చూడడమే కాదు మల్లయుద్ధము కూడ చేసినాను. అల్లాహ్ సహాయముతో, పవిత్ర సూక్తుల మహత్యముతో దానిని ఓడించితిని కూడ. నిన్ను నియమించిన కార్య సిద్ధిలో షైతాన్ అతని సంతానము అనేకములైన అడ్డంకులు వేయును. నీవు వాటిని లక్ష్య పెట్టక అల్లాహ్ దయ, అనుగ్రహముతో అనుచు ముందుకు సాగిపొమ్మని అల్లాహ్ నాకొకసారి తెలిపెను. అల్లాహ్ చూపిన మార్గమున నేను పయనించి నపుడు, షైతాన్ అతని సంతానము నన్ను భయపెట్టుటకు ప్రయత్నించి ఒకప్పుడు తలలు, మరొక్కప్పుడు మొండెములు దర్శనమిచ్చేవి. ఒకప్పుడు షైతాన్ సింహముల, చిరుత పులుల, ఏనుగుల రూపము దాల్చి ప్రత్యక్షమయ్యేది. కాని నేను దాని వైపు శ్రద్ధ వహించక "అల్లాహ్ దయానుగ్రహముతో" అనుచు ముందుకు సాగే వాడిని. నేను ఈ వాక్యము ఉచ్చరించునప్పుడు షైతాన్ అతని సంతానము అదృశ్యమయ్యేది. కొంత సమయములోనే ఒక క్రొత్త రూపములో నా ముందు ప్రత్యక్షమయ్యేది. అప్పుడు అదే బాణము ప్రయోగించేవాడిని. ఈ విధముగనే గమ్యానికి చేరితిని. అప్పటి నుండి నేను ప్రతి రచనకు ముందు "అల్లాహ్ దయానుగ్రహముతో" నని వ్రాయుదును.

అహ్మదీయులు మహిమలను నిరాకరింతురని కొందరు భావింతురు ఇది కూడ పచ్చి అబద్ధము. పవిత్ర ఖుర్ఆన్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిమలతో నిండివున్నది. ఇంతేగాక ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విధేయునికి కూడ అల్లాహ్ మహిమలు ప్రసాదించునని మా అభిమతం.

## మోక్షము గురించి అహ్మదీయుల విశ్వాసము

అహ్మదీయులు తప్ప మిగిలిన వారందరు నరకవాసులని అహ్మదీయుల నమ్మకమని కొందరి అపోహ. ఇది కేవలము శత్రుత్వ నింద మాత్రమే. ఒక అహ్మది నరకమునకు, అహ్మది కానివాడు స్వర్గమునకు అర్హుడు కాగలడని మా నమ్మకము. నోటి మాటలకు కాదు బాధ్యతలు పూర్తి చేయనంత వరకు స్వర్గము లభించదు. ఆ విధముగనే నరకం అని నంతమాత్రాన లభించదు. దాని ప్రవేశము కూడ కొన్ని షరతులతో లభించును బాల్యమునందు మరణించు వారిని, ఎత్తైన పర్వతములలో, అరణ్యములలో నివసించువారిని, తెలివి కోల్పోయిన వృద్ధులను, పిచ్చివారిని అల్లాహ్ ప్రశ్నించక పునరుత్థాన దినము అల్లాహ్ వారి కొరకు మరల ప్రవక్తను పంపి వారికి సత్యా సత్యాలు తెలుసుకొను అవకాశమిచ్చును. అప్పుడు మార్గదర్శనము పొందిన వారు స్వర్గము నందు ప్రవేశించును. ఇతరులు నరక ప్రవేశము చేయుదురని స్వయముగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నుడివి వున్నారు. కనుక అహ్మదీ కాని ప్రతివాడు నరకవాసుడని భావించుట శుద్ధ తప్పు. అహ్మదీయులకు ఈ నింద అంటగుట్టుట తప్పుదారి పట్టించుటకే. సత్యమును వినినచో స్వీకరించ, నమ్మవలసి వుండునని వినని వాడు, విని కూడ విశ్వసించని

వాడు అల్లాహ్ శిక్షకు అర్హుడని, అల్లాహ్ అనుగ్రహించినచో క్షమించగలడని మా నమ్మకము. అతని అనుగ్రహ విభజన మన వశము గాదు. ఒక దాసుడు తమ ప్రభువును దానము చేయుట నుండి ఆపలేడు. అల్లాహ్ మనకు ప్రభువు, చక్రవర్తి, మన సృష్టికర్త, యజమాని. అతని వివేకము, జ్ఞానము, అనుగ్రహము ముక్తికి అర్హత లేని వానిని కూడ క్షమించ కోరిన అతనిని నివారించువారము, ఆపువారము మనమెవరము?

అహ్మదీయుల విశాల ముక్తి ధృక్పదమును చూచి కొందరు మౌల్వీలు అహ్మదీయులపై "కుఫ్ర్" (అవిశ్వాస) ముద్ర వేసి వున్నారు. విశ్వాసి, అవిశ్వాసి ఎవడు కూడ శాశ్వత శిక్షకు సరికాదని మా నమ్మకము. పవిత్ర ఖుర్ఆన్ నందు అల్లాహ్ ఇట్లు నుడివెను.

وَرَحْمَتِىْ وَسِعَتْ كُلَّ شَىْءٍ

(అల్ ఆరాఫ్ 7:157)

అనగా "నా దయానుగ్రహము ప్రతి దానిపై గలదు" మరియు

فَاُمُّهٗ هَاوِيَةٌ

(అల్ ఖారిఅహ్ 101:10)

అనగా "అవిశ్వాసి, నరకము, పరస్పరము ఒక స్త్రీ, ఆమె శిషువు వలె నుండునని" అనెను. ఒకచోట

وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْاِنْسَ اِلَّا لِيَعْبُدُوْنِ

(అజ్జారియాత్ 51:57)

అనగా "సర్వ జిన్నాతులను, మానవులను నేను నన్ను ఆరాధించుటకు సృష్టించితి", ననెను. ఇలాంటి అనేక సూక్తులుండగా అల్లాహ్ అనుగ్రహము నరకవాసులను కప్పుకొనదని మేమెట్లు నమ్మగలము. నరకవాసి

అను(గహమునకు ఎన్నటికి దూరముండునని, తమను ఆరాధించుటకు అల్లాహ్ పుట్టించిన మానవులు అల్లాహ్‌ను ఆరాధించక షైతాన్‌నే ఆరాధింతురని, అల్లాహ్ (పేమ పిలుపు

فَادْخُلِيْ فِيْ عِبَادِيْ وَادْخُلِيْ جَنَّتِيْ

(అల్ ఫజ్ర్ 89:30,31)

అనగా "రమ్ము నా దాసులలో చేరి నా స్వర్గము నందు (పవేశించుమని" రాదని మేము ఎట్లు నమ్మగలము.

## హదీస్‌ల గురించి అహ్మదీయుల విశ్వాసము

అహ్మదీయులు హదీసులను నమ్మరని, వాఖ్యాతలను గౌరవించరని కొందరు అపోహ పడుదురు. ఇవి కూడ శుద్ధ తప్పులే. నిందారోపణలే. అనుసరించుట, అనుసరించక పోవుట అను సమస్యలో అహ్మదీయులు మధ్యే మార్గమవలంభింతురు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమును వీడి మరొకని మాటను వినుటకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అగౌరవమని, అధికారిని కాదనక బానిసను వినలేమని, గురువు సమక్షమున శిష్యునితో పాఠము తీసికోలేమని, వ్యాఖ్యాతలు ఎంత గొప్ప వారైనను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యులు, దాసులు, వారి గౌరవ మర్యాదలు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం విధేయతలో గలవని, వారి గొప్పదనము ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వముతో ముడిబడి యున్నదని అహ్మదియ్యత్ బోధించును. ఒక విషయము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసినదేనని రూఢియై, పవిత్ర ఖుర్‌ఆన్ దానిని ఋజువు పరచినచో అది తుది నిర్ణయమగును. అది రద్దు కాని ఆదేశం.

ఈ ఆదేశమును రద్దు చేయుటకు గాని, వ్యతిరేకించుటకు గాని ఎవరికి అధికారము లేదు. హదీసులను క్రోడీకరించిన వారిలో సజ్జనులు, దుర్జనులు, జ్ఞాపక శక్తిగల వారు. లేనివారు, బుద్ధిమంతులు, మందమతులు కూడ గలరు. కాని అందరు మానవులే. ఒక హదీసు పవిత్ర ఖుర్ఆన్‌ను బలపరచనిచో అది తిరస్కరించబడును. స్వయముగా వ్యాఖ్యాతలు కూడ హదీసులను రూఢి కానిది, సాధారణములైనవి, అనుమానాస్పదములు, బలహీన హదీసులని విభజించి వున్నారు. పవిత్ర ఖుర్ఆన్ చర్చించని, నమ్మకము కలగని, నానార్థములిచ్చు ఒక హదీసు వున్నచో నిశ్చయముగా వ్యాఖ్యాతల ననుసరించక తప్పదు. వీరు వీటి క్రోడీకరణ యందు తమ జీవితాలను అంకితము చేసినవారు. పవిత్ర ఖుర్ఆన్, హదీసు జ్ఞానము లేని ఒక వ్యక్తికి ఇమామ్ అబుహనీఫా, ఇమామ్ అహ్మద్, ఇమామ్ షాఫియీ, ఇమామ్ మాలిక్ లేదా ఇతర ధర్మ వ్యాఖ్యాతలను విమర్శించుటకు గాని, వారి మాటలను నిరాకరించు అధికారము గాని లేదు. ఒక వ్యాధిని ఒక సామాన్యుని కంటే ఒక వైద్యుడు బాగుగా తెలిసికొనగలడు. వైద్యుని నిర్ణయమే నమ్మదగినది. అటులే శాసన విషయములో గూడ ఒక సామాన్యుని కంటే ఒక న్యాయవాది మాటకు విలువ ఎక్కువ గలదు. ధర్మము విషయము నందు గూడ ఒక సామాన్యుని కంటే ఒక ధర్మ వ్యాఖ్యాతను నమ్మవలసి వుంది. వారి జ్ఞాపక శక్తి, వారి జ్ఞానము, వారి భక్తి లక్షల సామాన్య ప్రజల కంటే ఉత్తమమైనది, అధికమైనది. వారి తీర్పును నమ్మని కారణమేమి? అహ్మదియ్యత్ హదీసులననుకరించు వారిని గాని, అనుసరించక ఇమామ్ అబూహనీఫాను అనుసరించును. అనగా మొదటి స్థానము పవిత్ర ఖుర్ఆన్‌ది, రెండవది సరియైన హదీసులది, తరువాత ఇతర హదీసు వ్యాఖ్యాతలది. కనుక ఈ నమ్మకము వలననే

అహ్మదీయులు తమను ఒకప్పుడు 'హనఫీ' అని కూడ అందురు. అనగా అభూహనీఫా మతమును నమ్ముదురని అర్థము. హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాటలని రూఢి అయిన తరువాత అవి  సర్వ మానవుల, సర్వ ధర్మ వ్యాఖ్యాతల మాటల కంటే విలువ  గలవి, ఉత్తమములైనవి.

## తఖ్దీర్ గురించి అహ్మదీయుల విశ్వాసము

అహ్మదీయులు తఖ్దీర్ (మానవుని కర్మలకనుగుణంగా  వెలువడు మంచి చెడు ఫలితము)ను నమ్మరని కొందరు అజ్ఞానులు ఆరోపింతురు. ఇది కూడ తప్పిదమే. ఈ ప్రపంచము నందు అల్లాహ్ తఖ్దీర్ పునరుత్థానము వరకు కొనసాగునని, దీనిని తారుమారు చేయువారు లేరని అహ్మదీయుల నమ్మకము. తమ దొంగతనమును, ప్రార్థనా రాహిత్యాన్ని, అబద్ధమును, మోసమును, హత్యను, పాపమును అల్లాహ్‌కు అంటగట్టి తమ ముఖపు మసిని అల్లాహ్ ముఖమునకు పూయు ప్రయత్నమును మేము వ్యతిరేకింతుము. అల్లాహ్ ఒకే కాలమందు తఖ్దీర్, ఉపాయము అను రెండు కాలువలు ప్రపంచము నందు ప్రవహింప జేసెను.

بَيۡنَهُمَا بَرۡزَخٌ لَّا يَبۡغِيٰنِ

(అర్రహ్మాన్ 55:21)

అనుసరించి అవి పరస్పరము కలియకుండా చేయబడినదని తఖ్దీర్, ఉపాయము రంగములు వేర్వేరని, అవి తమ హద్దులను దాట లేవని, అల్లాహ్ తఖ్దీర్‌ను తప్పనిసరిగా నిర్ణయించినప్పుడు ఉపాయము ఏమియు చేయలేదని, ఉపాయ ద్వారము తెరిచిన అంశాలలో తఖ్దీర్‌పై ఆశ పెట్టుకొనుట తమ భవిష్యత్తును తాము నాశనమొనర్చుట తప్ప

మరేమి కాదని మా నమ్మకము. ఒకడు తమ దౌష్ట్యాన్ని తఖ్దీర్ ముసుగులో దాచుటకు తమ అలసత్వమును, నిర్లక్ష్యమును, భాగ్యము పేరిట తమ అల్లాహ్ ఉపాయ ఆదేశమిచ్చినను తఖ్దీర్‌పై ఆధారపడి వుండుటకు మేము వ్యతిరేకము. ఎందుకనగా దీని ఫలితమెప్పుడు అపాయ కరమైనదే. ముస్లిములు జాతీయాభివృద్ధి ప్రయత్నమును వీడి అల్లాహ్ తఖ్దీర్‌పై ఆధారపడినందు వలన ధర్మమునకే కాదు లౌకిక అభివృద్ధికి కూడ దూరమై పోయిరి. అల్లాహ్ ఉపాయ ద్వారములు తెరిచి విషయము లందు తఖ్దీర్‌పై ఆధారపడక ఉపాయ ప్రయత్నములు చేసి వుండినచో వారి స్థితి ఇంత హీనముగా మారి, ఆర్థికముగా వెనుకబడి వుండేవారు కారు.

## జిహాద్ గురించి అహ్మదీయుల విశ్వాసము

అహ్మదీయులు జిహాద్‌ను రద్దు చేసిరను అపోహ కూడ మిగిలిన ఆరోపణల కోవకు చెందినదే, సరియైనది కాదు. జిహాద్ అనగా ధర్మ యుద్ధము. అనగా అల్లాహ్ మార్గము నందు సలుపు యుద్ధము. ఖడ్గ బలముతో మతమార్పిడి చేయువారిని, ధర్మమును రూపుమాపు శత్రువులను ఎదుర్కొను యుద్ధము. ఇట్టి పరిస్థితులు ప్రపంచము నందు తారసిల్లినప్పుడు "జిహాద్" ఆదేశము ఇమామ్ వైపు నుండి రావలెను. జిహాద్ ప్రతి విశ్వాసి కర్తవ్యము. ఈ పిలుపు ఇమామ్ వైపు నుండి కానిచో ఎవరు జిహాద్ నందు పాల్గొనాలి. ఎవరు తమ వంతుకై ఎదురుచూడాలి తెలియదు. పాల్గొనని ప్రతి విశ్వాసి శిక్షకర్హుడగును. కాని ఇమామ్ వైపు నుండి పిలుపు వున్నచో తెలిసినను పాల్గొనని వ్యక్తి మాత్రము శిక్షకర్హుడగును. తన, పర దేశములో నైనా ఆంగ్లేయులు బలవంతంగా ఖడ్గమునపయోగించి ధర్మ మార్పిడికి ప్రయత్నించినందులకు అహ్మదీయ

సంఘము జిహాద్‌ను నిరాకరించిన మాట నిజమే. కాని వాస్తవముగా ఆంగ్లేయులు ఖడ్గము ద్వారా ధర్మ మార్పిడికి ప్రయత్నించినచో జిహాద్ అనివార్యమై వుండేది. జిహాద్ అనివార్యమైనప్పుడు ప్రతి ముస్లిం ఖడ్గము చేతబూని ఆంగ్లేయులనెదుర్కొనెనా? లేనిచో అహ్మదీయులు "మా దృష్టిలో జిహాద్ సమయమాసన్నము కాలేదని" అల్లాహ్‌కు సమాధానమిత్తురు. కాని వీరి విరోధులు ఏమని సమాధానమిత్తురో? "ఓ అల్లాహ్ జిహాద్ సమయమిదేనని, మా కర్తవ్యమని కూడా మాకు తెలిసి వుండెను. కాని ఓ అల్లాహ్ మా హృదయములందు భయము చోటు చేసికొనినందులకు భయపడని వారిని కూడ మేము జిహాద్ నందు పాల్గొననట్లు చేసితిమి." మేమట్లు చేసినచో ఆంగ్లేయులు మమ్ము బంధింతురని కూడ మేము భయపడితిమి అని సమాధానమిత్తురా? ఈ రెండు సమాధానములలో అల్లాహ్ స్వీకృతి పొందు సమాధానమేదో న్యాయవర్తులైన మీరే నిర్ణయింతురని మేము ఆశించుచున్నాము.

ఇంత వరకు అహ్మదియ్యత్‌ను ఏ మాత్రము తెలిసికొనక దాని శత్రువులు బోధించినవే అహ్మదియ్యత్ బోధ అని నమ్మిన వారిని గూర్చి చర్చిండమైనది. ఇప్పుడు అహ్మదియ్యత్‌ను కొంత వరకు తెలిసికొని, అహ్మదీయులు అల్లాహ్‌ను నమ్ముదురని, పవిత్ర ఖుర్‌ఆన్‌ను, హదీసులను నమ్మి, ప్రార్థనలు సలుపుదురని, ఉపవాస వ్రతమును ఆచరింతురని, హజ్, దానములు చేయుదురని, అంతిమ దిన తీర్పును కూడ నమ్ముదురని వారికి బాగుగా తెలుసు. వారిని సంబోధించి ప్రస్తావించడం ఎంతైనా అవసరము. వారు అహ్మదీయులను చూచి, వీరు ముస్లిములైనను క్రొత్త వర్గముగా విభజింపబడుటను వారు ఆశ్చర్యముగా చూచుదురు. వారి దృష్టియందు అహ్మదీయుల మార్గము, నమ్మకాలు ఆరోపణారహితములే

కాని ఒక క్రొత్త వర్గ స్థాపన సరియైనది కాదు. ఎందుకనగా భేదము లేనప్పుడు ఆరోపణకు స్థానమెక్కడ? విరుద్ధత, తేడా లేనప్పుడు మరో మస్జిద్ అవసరమేమనేది వారి ప్రశ్న.

## క్రొత్త సంఘ స్థాపనకు గల కారణము

ఈ ప్రశ్నకు సమాధానము ఆధ్యాత్మికముగా, జ్ఞాన సంబంధమైన రెండు విధములుగా ఇవ్వవచ్చును. జ్ఞానసంబంధమైన సమాధానమిది. సంఘము అనగా సంఖ్య పేరు కాదు. వెయ్యి, లక్ష, కోటాను కోట్ల మనుషులను సంఘమునకు, కలిసికట్టుగా, ఒకే త్రాటిపై ఏకమై కర్మలు చేయు నిర్ణయము తీసుకొను మనుషుల సమూహమును సంఘమందురు. వారు ఒక ప్రణాళికననుసరించి కార్యములు చేయుదురు. ఇట్టి వారి సంఖ్య ఐదేడు వున్నను అది సంఘముగా పరిగణింపబడును. ఈ అంశము లేనప్పుడు వారు కోటాను కోట్లున్నను సంఘము కానేరదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవకృత్వ దావా చేసినప్పుడు మొదటి దినము వారిని నమ్మినవారు కేవలము నల్గురు. వారితో ఐదుగురు. అయినను వారిది ఒక సంఘము. కాని మక్కా ఏడు వేల జన సంఖ్య సంఘము కాదే. అరబ్ వాసులు కూడ సంఘముగా లేరే. కారణము వారి వద్ద సామూహిక ప్రణాళిక గాని కలిసికట్టుగా కార్య నిర్వహక మార్గము గాని లేదు. ఈ ప్రశ్నకు ముందు సర్వ ముస్లిములిపుడు ఒక సంఘమా? అని ఆలోచించు అవసరమెంతైనా గలదు. ప్రపంచ ముస్లిములందరు సర్వ విషయములందు కలిసి కట్టుగా కార్య నిర్వహణ చేయుటకు తీర్మానించి నారా ? వారి వద్ద ఏదేని సామూహిక ప్రణాళిక గలదా ? ఇక సానుభూతి అంటారా ? సానుభూతి విషయమునందు ముస్లిములు వెనుకకేమి పోరు.

కాని అది కూడ కొందరి హృదయాలలోనే గలదు. అదియును గాక ఈ వైరుధ్యమును దూరము చేయు ఒక ప్రణాళిక కూడ లేదాయే. వైరుధ్యము సంఘము నందుండును. ప్రవక్తల కాలపు సంఘాలలో కూడ వుండినది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలమందు కూడ ఒకప్పుడు అన్సార్, మహాజిర్లలో మరొక్కపుడు కొన్ని జాతులలో వైమనష్య మేర్పడినది. కాని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా అది సమసిపోయెను. ఖిలాఫత్ హయాం నందు కూడ వైమనుష్యాలేర్పడేవి. కాని ఖలీఫాలు తీర్మానించినప్పుడు అవి మాయవయ్యేవి. ఖిలాఫత్ అంతమైన తరువాత కూడ ముస్లిములు సుమారు డెబ్బది సంవత్సరముల వరకు ఒకే ప్రభుత్వ ఆధీనము నందుండిరి. కాని తరువాత ముస్లిములు రెండు వర్గములుగా విభజింపబడిరి. ఒక వర్గము స్పేన్, రెండవది మిగిలిన ప్రపంచము. ముస్లిములు అధిక భాగము ఒక నియమబద్ధ ప్రణాళికను అనుసరించేవారు. కాని మూడు వందల సంవత్సరముల తరువాత అది తునాతునకలై ముస్లిములయందు వైరుధ్యముద్భవించి విచ్ఛిన్నత ఏర్పడెను.

خَيْرُ الْقُرُوْنِ قَرْنِيْ ثُمَّ الَّذِيْنَ يَلُوْنَهُمْ ثُمَّ الَّذِيْنَ يَلُوْنَهُمْ يَفْشُوا الْكَذِبُ

**(ముస్లిం కితాబుల్ ఫజాయిల్ ఫీ ఫజ్లిస్సహాబహ్**

**సుమ్మల్లజీన యలూనహుమ్)**

అని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనినది నిజమే. అనగా అన్నింటి కంటె నా శతాబ్దము ఉత్తమమైనది. రెండవ శతాబ్దము వారు వారి తరువాతి స్థానము, మూడవ శతాబ్దము వారు వారి తరువాతి స్థానము నాక్రమింతురు. తరువాత ప్రపంచము నుండి సత్యము మాయమై అన్యాయము, అతివాదము, వైరుధ్యము వ్యాపించును. అటులనే జరిగెను.

గత మూడు శతాబ్దాలలో ముస్లిములు ఈ వైరుధ్యము వలన తమ శక్తిని కోల్పోయిరి. ఒకానొకప్పుడు ముస్లిము రాజులకు మొత్తము ఐరోపా భయపడేది. కాని ఇప్పుడు మొత్తము ఇస్లామి ప్రభుత్వాలు కలిసి ఐరోపా, అమెరికా ప్రభుత్వము నెదిరించు శక్తి కలిగి లేవు. సీరియా, లెబ్నాన్, సౌదిఅరేబియా, ఈజిప్టు దేశాలు, ఫలస్తీన సైన్యములు, ఫలస్తీనలో ఏర్పడిన ఒక చిన్న యూదుల ప్రభుత్వము నెదుర్కొనుచున్నవి. ఐ.రా.స. యూదులకు నొసంగిన విస్తీర్ణము కంటె అధిక ప్రాంతమిపుడు వారి ఆధీనము నందు గలదు. అమెరికా, ఆంగ్లేయ ప్రభుత్వాలు యూదుల ప్రభుత్వమునకు సహాయము చేయునది కూడ వాస్తవము. కాని ఒకప్పుడు ముస్లిము దేశాలు మొత్తము పశ్చిమ దేశాలను జయించేది. ఇప్పుడు పశ్చిమ దేశాలు మొత్తము ముస్లిము దేశాల కంటే శక్తివంతులైనవి కారణమేమి? సంఘముగా సంఘటితముగా ఏ వర్గము ముస్లిములో లేదు. ప్రభుత్వాలు గలవు కాని పాకిస్తాన్, ఈజిప్టు, అఫ్ఘానిస్తానము, సీరియా, ఈరాన్ ప్రభుత్వాలు ఇస్లాంవి కానే కావు. ముస్లిములను అల్లాహ్ పేరిట ఏకము చేయునది ఇస్లాం అటువంటి ప్రణాళిక ఇపుడు ప్రపంచమందు లేదు. ముస్లిము దేశాల మధ్య సానుభూతి గలదు కాని ఒకదాని మాట మరొకటి వినదు. ఆంతరంగిన విషయములలో అస్వతంత్రులు. వారిని ఒకే త్రాటిపై ఏకము చేయునదేమియును లేదు. ఇపుడు ముస్లిములు, ముస్లిం ప్రభుత్వాలు కూడ గలవు కాని ముస్లిములు ఒక సంఘముగా లేరు. పాకిస్తాన్ జల విభాగము బలము పుంజుకొని హిందూ మహా సముద్రము నేలునని, నావికా శక్తిని చూచి భారత దేశము వణుకునని, ప్రపంచ మార్కెట్లు దాని గుప్పిటలో వుండి దాని బలము అమెరికా శక్తి కంటే అధిక మైందని ఊహించినచో సీరియా, ఈజిప్టు, ఈరాన్, పాలస్తీనా

దేశాలు దానిలో విలీనమగుటకు సిద్ధమేనా? ఎన్నటికి కావు. దాని గొప్పదనము, దాని శక్తిని స్వీకరింతురు. సానుభూతి తెలుపుటకు సిద్ధమగును కాని తమ అధికారము వీడుటకు, విలీనమగుటకు ఎన్నడు సిద్ధము గావు. ముస్లిముల రాజకీయ పరిస్థితులు ఇప్పుడు మెరుగవు చున్నవి. మరి కొన్ని ఇస్లామ్ ప్రభుత్వాలు ఆవిర్భవించుచున్నవి, కాని ప్రపంచ ముస్లిములందరిని ఒక ఇస్లామీ సంఘముగా పరిగణింపలేము. ఎందుకనగా అవి వివిధ రాజకీయ, ప్రభుత్వాలలో విభజింపబడి వున్నవి. వీటన్నిటిని ఏకము చేయు శక్తి ఏదియును లేదు. కాని ఇస్లాం అంతర్జాతీయ ధర్మమని దావా చేయును. ఇస్లాం అరబ్బు ముస్లిములది కాదు. ఇస్లాం సీరియా ముస్లిములది కాదు. ఇస్లాం ఈరాన్ ముస్లిములది కాదు. ఇస్లాం అఫ్ఘానిస్తాన్ ముస్లిములదని అనలేము. ప్రపంచ దేశాల ముస్లిములు ఇస్లాం పేరిట ఏకమైనప్పుడు, ఏకము చేయు సంఘమును ఇస్లామీ సంఘమన గలము. ఎంత వరకు ఇట్టి సంఘము ప్రపంచమందు ఆవిర్భవించదో అంత వరకు ముస్లిముల సంఘము లేదని, ప్రభుత్వము, రాజకీయము వున్నను మౌలిక ప్రణాళిక గాని, సామాజిక, ఆర్థిక, ధార్మిక, రాజకీయ ప్రణాళికలు కూడ లేవని చెప్పక తప్పదు.

ఇస్లామ్ శత్రువులను వ్యక్తిగతముగా ఒక ముస్లిమ్ దేశము ఎదుర్కొనుట వేరు. కలిసికట్టుగా శత్రువుల ఎత్తుకు పై ఎత్తు వేసి నలు వైపుల నుండి అందరు ఏకమై ఒక పద్ధతిలో ఎదుర్కొనుట వేరు. ప్రణాళికను దృష్టియందుంచినను ముస్లిములు ఒక సంఘము కాదు. పై రెండు అంశాలను దృష్టియందుంచుకొని ఏదేని ఒక సంఘమేర్పడినచో అది క్రొత్త వ్యవస్థ లేక సంఘమని ఆరోపించుట తగదు. ముందు సంఘము లేకుండెను. ఇప్పుడు ఒక సంఘమేర్పడినదనుట ఉచితము. ఒకే ప్రార్థనా,

ఒకే ఖిబ్లా, ఒకే ఖుర్ఆన్, ఒకే ప్రవక్త అయినప్పటికి అహ్మదీయ సంఘము వేరే ఒక సంఘము స్థాపించుట అవసరమేమని, భావించు వారితో ఇస్లామ్‌ను ఒక సంఘముగా చేయు కాలమాసన్నమైనదని, దీని కొరకు ఎంత వరకు ఎదురు చూడవలసి వుండునో ఆలోచించగలరని విజ్ఞప్తి చేయుచున్నాను. ఈజిప్టు, అఫ్ఘానిస్తాన్, ఈరాన్, ఇతర ఇస్లామీ ప్రభుత్వాలు తమ తమ స్థానాలలో పని చేయుచున్నవి. కాని ఒక వెలితి, తగ్గుదల ఏర్పడినది. దానిని రూపుమాపుటకే అహ్మదీయ సంఘస్థాపన జరిగినది. తురష్కులు, తురష్క ఖిలాఫత్‌ను అంతమెందించినపుడు ఈజిప్టు ఉలమాలు కొందరు ఈజిప్టు రాజు సహాయముతో ఖిలాఫత్ ఉద్యమమును ప్రారంభించిరి. దీని ముఖ్యోద్దేశ్యమేమనగా ముస్లిములందరు ఈజిప్టు రాజును వారి ఖలీఫాగా భావించవలెను. ఇతర ఇస్లామి దేశాలలో ఈజిప్టు దేశము అగ్రస్థానమలంకరించవలెను, కాని సౌదీ అరేబియా దీనిని వ్యతిరేకించి, ఆంగ్లేయుల ప్రోత్సాహము గలదని, ఖిలాఫత్ అర్హత కేవలము సౌదీ అరేబియాకే గలదని ప్రచారము చేసెను. నిశ్చయముగా ఖిలాఫత్ అనగా ముస్లిములందరిని ఏకము చేయు బంధము. కాని ఖిలాఫత్ పదము ఒక రాజుతో జోడించినపుడు మిగిలిన రాజులు తమ ప్రభుత్వాలు ఇక అంతమొందునని భావించి వ్యతిరేకించిరి. లాభదాయక ఈ ఉద్యమము నిరర్థక మయ్యెను. ధార్మిక సిద్ధాంతాలతో ప్రజలలో నుండి ఈ ఉద్యమమే ప్రారంభమై వుండినచో రాజకీయ వ్యతిరేకత పనిచేయక వర్గ వ్యతిరేకత ఆటంక పరచును. రాజకీయ వ్యతిరేకత వలన ప్రోత్సహించు రాజ్యము నందే ఈ ఉద్యమము పరిమితమగును. వర్గ వ్యతిరేకత ఆదేశము వరకు దీనిని పరిమితము చేయలేరు. ఆ ఉద్యమము ప్రతి దేశమునకు వ్యాపించును. ఇస్లాం ప్రభుత్వము లేని దేశాలలో కూడ వ్యాపించును.

ఎందుకనగా రాజకీయ వ్యతిరేకత వుండదు గనుక రాజకీయ జోక్యము లేనందున ప్రారంభ దశలో ఆయా ప్రభుత్వాలు కూడ దీనిని వ్యతిరేకించవు. ఈ అంశము నందు అహ్మదీయ సంఘము నిదర్శనము అహ్మదియ్యత్ కేవలము ముస్లిములను ఏకము చేయగోరును. ప్రభుత్వ కాంక్ష, రాచరిక వాంఛలేదు. ఆంగ్లేయులు కొన్ని సందర్భాలలో అహ్మదియ్యత్‌ను కష్టములకు గురి చేసినను ధార్మిక సంస్థ అయి వుండి నందు వలన స్పష్టమైన వ్యతిరేక ధోరణిని నవలంభించక పోయిరి. అఫ్ఘానిస్థానమందు ముల్లాల వత్తిడితో రాజులు అప్పుడప్పుడు కఠిన వైఖరులను పాటించిరి. కాని వ్యక్తిగత సమావేశాలలో తమ నిస్సహాయ స్థితిని వెల్లడించిరి. ఇతర దేశాలలో ప్రజలు, ఉలమాలు వ్యతిరేకించిరి కాని ఈ సంఘము తమ ప్రభుత్వమునకు వ్యతిరేకమని ఏ ప్రభుత్వము కూడ భావించలేదు. ఇది సరియైనది, నిజము. ఎందుకనగా అహ్మదియ్యత్ కేవలము ముస్లిములను ఏకము చేసి వారి ధార్మిక స్థితిని మెరుగు పరచుటకు, ఇస్లాం వ్యతిరేకులతో, శత్రువులతో నైతిక, ఆధ్యాత్మిక ఆయుధాలతో నెదుర్కొను శక్తి నింపుటకు నడుము బిగించింది. ఈ దృక్పధముతోనే అహ్మదీయ ప్రచారకులు అమెరికాకు వెళ్ళిరి. ఆసియా వాసులను వ్యతిరేకించునటులే అహ్మదీ ప్రచారకులను వారు వ్యతిరేకించిరి. కాని ధర్మ ప్రచారకులని వ్యతిరేకించ లేదు. ఇదే రీతిని డచ్, ఇండోనేషియా ప్రభుత్వాలు అవలంభించినవి. రాజకీయ జోక్యమే లేదని గ్రహించి వారు బహిరంగ వ్యతిరేకతను వీడి గుప్తముగా మా కార్యకలాపాలను కనిపెట్టుచు నిర్లక్ష్యముగా వ్యవహరించిరే కాని ఎట్టి చర్య తీసుకోరైరి. వారి ధర్మ విరుద్ధ ప్రచారము చేయువారము కనుక. వారి వ్యవహారము నందు సానుభూతిని మేము ఆశించే వారము కాదు. మా వైపు నుండి వారి రాజకీయము నందు జోక్యము లేనప్పుడు

వారు మాతో ఢీకొను ప్రశ్నే పుట్టదు. ఫలితముగా అహ్మదియ్యత్ ప్రతి దేశము నందు స్థాపించబడినది. భారత దేశము, ఈరాన్ నందు, అఫ్ఘానిస్థానము, ఇరాక్ నందు, సీరియా, ఫలస్తీనము నందు, ఈజిప్టు, ఇటలీ, స్వీట్జర్ల్యాండ్, జర్మని, ఇండోనేషియా, మలేషియా, తూర్పు పశ్చిమ ఆఫ్రికా, ఎబిసేనియా, అర్జంటినా మొదలగు ప్రతి దేశములందు కొద్దో, గొప్పో సంఖ్యలో అహ్మదీయ సంఘం గలదు. వారు తమ జీవితాలను ఇస్లాం కొరకు అంకితము చేసి ప్రతి త్యాగమునకు సిద్ధముగా వున్నారు. ప్రాణాలిచ్చు చున్నారు. ఒక ఆంగ్లేయ లెఫ్టినెంట్ తమ జీవితమును ఇస్లాం కొరకు అంకితము చేసి మత ప్రచారకునిగా ఇంగ్లాండ్‌లో పని చేయు చున్నాడు. నియమము తప్పక ప్రార్థన సలుపుచు, మద్యపానములను వీడి స్వంతార్జితముతో ట్రాక్ట్ మొదలగు లిటరీచర్‌ను ముద్రించి, సభలేర్పరచి, కృషి చేయుచున్నాడు. అతనికి మేమిచ్చు పారితోషికము ఇంగ్లాండ్‌లోని ఒక సామాన్య కూలి సంపాదించు వాని కంటె చాలా తక్కువ. మరొక జర్మన్ సైనిక అధికారి ఎంతో శ్రమపడి, ఎంతో ప్రయత్నము చేసి జర్మనీ నుండి బయట పడుటలో కృతార్థుడై ఇప్పుడిప్పుడే స్విట్జర్ల్యాండ్ చేరుకున్నాడు. ఈ యువకుడు ఇస్లాం సేవ కొరకు సిద్ధమై వున్నాడు. ఇస్లాం ధర్మ తర్ఫీదు పొందుటకు పాకిస్తాన్ వచ్చుచున్నాడు. అధ్యయనము పూర్తి అయిన తరువాత ఏదో ఒక దేశమందు మత ప్రచారకునిగా పని చేయుటకు ఉవ్విళ్ళూరు చున్నాడు.

ఒక జర్మన్ యువ రచయిత, అతని భార్య ఇస్లామ్ బోధ పొందుటకు తొందరలోనే పాకిస్తాన్ రావచ్చును. హాలేండ్ నుండి ఒక యువకుడు తమను ఇస్లామ్ కొరకు అంకితము చేసి మత ప్రచారకునిగా వెళ్ళుటకు సిద్ధముగా నున్నాడు. నిస్సందేహముగా అహ్మదీయుల సంఖ్య

చాలా కొద్దిగా నున్నది. కాని దీని ద్వారా ప్రతి దేశము నందు కొంత మంది అయినను దీనిలో చేరి అంతర్జాతీయ ఐక్యతకు పునాది వేయుచున్నారు. కొందరు రాజకీయ వేత్తలు దీనిలో చేరుచున్నారు. ప్రారంభమున ప్రతి ఉద్యమమందు తక్కువ సంఖ్యనే వుండును. కాని ఒక సమయమున బలము పుంజుకొని కొద్ది దినములలోనే ఐక్యత బీజమును నాటుటలో సఫలీకృతమగును. రాజకీయమునకు రాజకీయ పార్టీల అవసరము. ధార్మిక, నైతిక శక్తి కొరకు ధార్మిక, నైతిక సంఘాలు అంతే అవసరము. ఈ విషయములో జోక్యము కలిగించు కొనినచో తమ కార్యములకు వెనుకంజ వేయునను భయముతో అహ్మదీయ సంఘము రాజకీయమునకు దూరముగా నుండును.

## అహ్మదియ్యా జమాఅత్ కార్యనిర్వహణ ప్రణాళిక

కార్యనిర్వహణ నందు కూడ అహ్మదియ్యా సంఘము తప్ప మరో సంఘము మౌళిక ప్రణాళిక కలిగి లేదు. క్రైస్తవ దాడులనూహించి అహ్మదియ్యా సంఘము ప్రతి దేశము నందు దానిని ఎదుర్కొనుచున్నది. ప్రపంచము నందు ఇప్పుడు బలహీనమైనది. కొన్ని విషయాలలో బలవంతమైనది. ఆఫ్రికా ప్రాంతము, క్రైస్తవులు తమ శక్తినంతయు ఆఫ్రికా ఖండము నందు వినియోగించుచున్నారు. వారిపుడు తమ సంకల్పములను స్వతంత్రముగా బహిర్గత మొనర్చుచున్నారు. ఇంతకు ముందు క్రైస్తవ మత గురువులు మాత్రమే ఇటు శ్రద్ధ వహించేది కాని ఇంగ్లాడ్ కన్సర్వేటివ్ పార్టి, తరువాత లేబర్ పార్టి ఇటువైపు శ్రద్ధ వహించి ఆఫ్రికా ప్రగతితో యూరప్ విముక్తి ఆధార పడి వున్నదని ప్రకటించినవి. వారు ఆఫ్రికా వాసులు క్రైస్తవులయినపుడే ఇది సాధ్యమని ఊహించిరి. దీనిని

అహ్మదీయులు 24 సంవత్సరముల ముందే పసిగట్టి ఇరువది నాల్గు సంవత్సరములకు ముందు తమ మత ప్రచారకులను పంపెను. అక్కడ వేల మంది క్రైస్తవ మతమును వీడి ఇస్లాంను స్వీకరించిరి. ఆఫ్రికా యందు సంఘటిత ముస్లిం సంఘము అహ్మదియ్యత్ ఒకటే గలదు. దీని నెదుర్కొను టకు క్రైస్తవులు వెనుకాడు చున్నారు. నిరంతరము వారు తమ ప్రచారము నందు అహ్మదియ్యత్ కార్యదీక్ష క్రైస్తవ మిషనరీల ప్రయత్నములను మట్టిపాలు చేయుచున్నదని చాటుచున్నారు. ఈ ప్రయత్నములే తూర్పు ఆఫ్రికా యందు జరుగుచున్నవి కాని ప్రారంభ దశలో నున్నందు వలన పశ్చిమ ఆఫ్రికా ప్రగతి ఇక్కడ లేదు. అయినను క్రైస్తవులలో నుండి కొందరు ముస్లిములగుచున్నారు. కొన్ని సంవత్సరముల తరువాత మత ప్రచారకుల ప్రయత్నములు ఫలించగలవని నమ్మకము గలదు. ఇండోనేషియా, మలేషియా నందు కూడ ఇస్లాం వీడిన వర్గములను ప్రోగుచేసి, ఏకము చేసి శత్రువుల నెదుర్కొను ప్రయత్నాలు జరుగుచున్నవి. అమెరికా సంయుక్త రాష్ట్రము, క్రైస్తవ ప్రభుత్వాలలో ముందంజ వేసినది. అక్కడ కూడ అహ్మదీయ ప్రచారకులు కృషి చేయుచున్నారు ఫలితముగా వేల అమెరికా వాసులు ఇస్లాం స్వీకరించిరి. ఇస్లాం ప్రచారమునకు వార్షికంగా వేల రూపాయలు వ్యయమగుచున్నవి. అమెరికా ధనమునకు ఇది ఏ పాటి సాటి గాదు క్రైస్తవ ప్రచారకుల ప్రయత్నమునకు ఇది అణువు మాత్రమే. క్రైస్తవులు ముస్లిముగా మారుచున్నారే గాని ముస్లిములను క్రైస్తవులుగా చేయలేకపోతున్నారు. కనుక అహ్మదియ్యత్ ఒక క్రొత్త సంఘమును ఎందుకు స్థాపించినదని అనకూడదు. ఇంతకు ముందు ఎలాంటి జమాఅత్ లేనందున అహ్మదియ్యత్ ఒక జమాఅత్‌ను స్థాపించినదని అనవలెను. కావున ఇది ఆరోపించు విషయమా లేక ప్రశంసనీయమా ?

## అహ్మదీయుల కొరకు వేరే వ్యవస్థ అవశ్యకత

ఒక వేరే సంస్థ నిర్మాణమవసరమేమి అని కొందరు ప్రశ్నింతురు. ఈ ప్రశ్న ఇతర ముస్లిములను అడగ వలసి వుండెను. ఒక కమాండర్ సైనికులకే యుద్ధరంగ ప్రవేశ అనుమతి నొసంగును కాని సైనికేతరులను పంపునా? సంఘనిర్మాణమే కానిచో అహ్మదీయ స్థాపనకు ఎవరిని ఆదేశించేవాడు. ఎవరితో పని తీసుకొను వాడు అటులనే వారి ఖలీఫాలు ఎవరితో పని తీసుకొనువారు, ఎవరినాదేశించువారు? పనిచేయుటకు ప్రతి ముస్లిమును వారు యాచించువారా? వారెందుకు సహకరించేవారు. ఇది తెలివి కందని విషయము. కార్య సిద్ధి కొరకు ఒక సంఘటిత సంఘమ వసరము. అంకిత భావము గలవారి అవసరము ఆలోచించినచో అహ్మదియ్యత్ అవలంభించిన మార్గమే సరియైనదని తెలియును. దీనిని అవలంభించే అది ఇస్లాం కొరకు త్యాగములు చేయు ఒక సంఘమును ఒక వ్యవస్థను స్థాపించ గలిగినది. ఈ మార్గము, పద్ధతి అవలంభించు వరకు అది ఇట్టి వారి సంఖ్యను పెంచును. అప్పుడు అవిశ్వాసము ఇస్లాం బలమును పుంజుకొనినదనూహించి తమ బలమునంతయు కూడుకొని దాడి చేయును. కాని ఆ సమయము దాటి పోయి వుండును. రంగము ఇస్లాం వశమై వుండును. రాజకీయ ప్రయత్నములలో మేము జోక్యము చేయము. మాకర్థమగునంత వరకు మీరు మీ కార్యములు చేయుచు మా మార్గమును ఆటంక పరచకుమని వారితో మేము మనవి చేయుదుము. మీకు వారి పద్దతి మంచిదని తోచినచో వారినే అనుసరించుము. మా పద్ధతి, మార్గము మంచిదని భావించినచో మమ్ము అనుసరించుమని విన్నపము. వారి మార్గమునందు త్యాగము తక్కువ, కీర్తి అధికము, మా

మార్గమునందు త్యాగమధికము, కీర్తి తక్కువ. ఎవరి భాగము వారికి లభించును. సత్యము, మంచిని కోరువారు, ఇస్లాం అనివార్యమని భావించువారు మా వర్గము నందు చేరుదురు. రాజరికమును కోరువారు వారిలో చేరుదురు. కనుక జగడమాడుట కెంతమాత్రము ఆస్కారమూ, అవసరము లేదు. రెండు వర్గాలు జాతి మేలు కొరకు తాపత్రయ పడుచున్నవి. కాని రంగములు వేరు. ఇదంతయు తెలివికందు సమాధానము. ఆధ్యాత్మిక సమాధాన మిపుడు చదవుము. ఇదే నా దృష్టియందు సరియైనది. ప్రపంచము నందెపుడు అన్యాయము, దౌష్ట్యము ప్రబలునో అప్పుడు ఆధ్యాత్మిక విలువలు సన్నగిల్లి ప్రజలు ధర్మము కంటే ప్రాపంచక విషయాలకు ప్రాముఖ్యతనిత్తురు. అప్పుడు అల్లాహ్ తమ దాసుల మార్గ దర్శనార్థము, మార్గము తప్పిన వారిని మరల అతని వైపు తెచ్చుటకు, అతడు పంపిన ధర్మ స్థాపనార్థము ఒక అవతారమును, సందేశహరునిని పంపును. ఇది అల్లాహ్ పద్ధతి. కొన్ని సందర్భాలలో ఈ సందేశహరులు తమ వెంట షరీఅత్ (శాసన ఆదేశాలు) తెత్తురు, కొన్ని సమయములందు ముందున్న షరీఅత్‌ను అనుసరింతురు. అల్లాహ్ తమ ఈ పద్ధతిని పవిత్ర ఖుర్ఆన్ యందు అనేక పర్యాయములు తెలిపెను.

అల్లాహ్ గొప్పవాడు, సందేహము లేదు. మానవుడు అతని ముందు పురుగు కంటె అధముడు. నిస్సందేహముగా అల్లాహ్ కార్యములు వివేక పూరితములు. ఏ కార్యము కూడ నిరర్ధకమైనదీ, అకారణముగా చేయదు. పవిత్ర ఖుర్ఆన్ నందు అల్లాహ్ ఇట్లు నుడివెను.

وَمَا خَلَقْنَا السَّمٰوٰتِ وَالْاَرْضَ وَمَا بَيْنَهُمَا لٰعِبِيْنَ

(అద్దుఖాన్ 44:39)

అనగా మేము భూమ్యాకాశమును అకారణముగా పుట్టించలేదు. వాటి

సృష్టి ఉద్దేశ్యముతో కూడినది. ఆ ఉద్దేశ్యము మానవుడు అల్లాహ్ గుణములను బహిర్గత మొనర్చుట, అతని ఆదేశానుసారము మారి, పై స్థాయినందుకొనిన వారికి అల్లాహ్‌తో పరిచయము చేయించుట సృష్టి ప్రారంభము నుండి అల్లాహ్ పద్ధతి ఇదే గలదు. వివిధ కాలములందు అల్లాహ్ తమ వివిధ సందేశహరులను ప్రపంచము నందు పంపెను. ఒకప్పుడు అల్లాహ్ గుణములు ఆదం (అ) ద్వారా ప్రత్యక్షమైతే మరోసారి నూహ్ (అ) ద్వారా. ఒకప్పుడు అబ్రాహం (అ) రూపమునందు, మోసెస్ నందు, దావూద్ రూపములో అల్లాహ్ రూపము బహిర్గతమయ్యెను. ఒకప్పుడు మసీహ్ తమలో అల్లాహ్ ప్రకాశమును చూపెను. తుదకు సంపూర్ణముగా హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ గుణాలను వివరముగా వ్యక్తిగతముగా, సామూహికముగా గొప్ప వైభవముగా బహిర్గత మొనరించి నపుడు పూర్వపు ప్రవక్తలందరు సూర్యుని ముందు నక్షత్రములు మందమైనట్లయ్యిరి. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం రాకతో మొత్తము శాసనాలు (షరీఅత్‌లు) అంతమైనవి. షరీఅత్‌తో వచ్చు ప్రవక్తల దారి మూసి వేయబడినది. పక్షపాతము, కారణము లేకుండా కాదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెచ్చిన షరీఅత్ మొత్తం అవసారాలను తీర్చునదై వుండెను. అల్లాహ్ వైపు నుండి వచ్చునది వచ్చెను. కాని మానవుల గురించి వారు సత్పథమునే అవలంభింతురని, సత్బోధను విస్మరించరని ఎక్కడా లేదు. పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇట్లు ప్రకటించెను.

يُدَبِّرُ الْاَمْرَ مِنَ السَّمَآءِ اِلَى الْاَرْضِ ثُمَّ يَعْرُجُ اِلَيْهِ
فِىْ يَوْمٍ كَانَ مِقْدَارُهٗۤ اَلْفَ سَنَةٍ مِّمَّا تَعُدُّوْنَ

(అస్సజ్‌దహ్ 32:6)

అనగా అల్లాహ్ తమ తుది సందేశమును, తమ ఈ అంతిమ షరీఅత్ (శాసనము) ను ఆకాశము నుండి భూమి పై స్థిర పరచును. మానవుల వ్యతిరేకత దీనికి ఆటంకము కలిగించలేదు. ఒక సమయము తరువాత ఈ సందేశము ఆకాశమునకెక్కుట ప్రారంభించును. వెయ్యి సంవత్సరముల లో ఇది ప్రపంచము నుండి మాయమగును. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సమయమును మూడు వందల సంవత్సరములుగా తెలిపిరి. పవిత్ర ఖుర్ఆన్ "అలీఫ్ లాం రా" ద్వారా ఈ సమయమును రెండు వందల డెబ్బది ఒక్క సంవత్సరములని నిర్ణయించును. ధర్మము ఆకాశము పై నెక్కు వెయ్యి సంవత్సరములను దీనితో కూడినచో పన్నెండు వందల డెబ్బది ఒక్క సంవత్సరములగును అనగా ఇస్లాం ఆత్మ మాయమగు కాలము పవిత్ర ఖుర్ఆన్ ప్రకారము పన్నెండు వందల డెబ్బది ఒక్క సంవత్సరములు లేదా పదమూడవ శతాబ్ది అంతము. ప్రపంచము ఎల్లప్పటికి షైతాన్ వశము కాకుండ, శాశ్వతముగా అల్లాహ్ ప్రభుత్వము ప్రపంచము నుండి మాయముగాకుండా అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్‌లో తెలిపిన విధముగా అల్లాహ్ వైపు నుండి ఒక మార్గదర్శకుడు, సందేశ హరుడు తప్పక వచ్చును. అల్లాహ్ వైపు నుండి ఎవరైన సరే తప్పక వచ్చుచుండును. ఆదం, నూహ్, అబ్రహం, మోసెస్, ఏసు క్రీస్తు అనుచరులు అపమార్గ మవలంభించినపుడు వారికి మార్గదర్శనము చూపిన అల్లాహ్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు మార్గము దప్పినపుడు మార్గము చూపక పోవడము సాధ్యమా? సంభవమా? హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను గూర్చి వారిలో చిన్న చిన్న తప్పులేర్పడినప్పుడు వాటిని సవరించుటకు, దూరము చేయుటకు ప్రతి శతాబ్ది అంతములో ఒక

ముజద్దిద్ (సంస్కర్త) నియమింపబడునని భవిష్యవాణి గలదు. సూక్ష్మ తప్పిదములను దూరము చేయుటకు సంస్కర్తలు వత్తురు కాని ఒక పెద్ద ఉపద్రవమును దూరము చేయుటకు, రూపుమాపుటకు ఎవరు రారను విషయము నమ్మశక్యమా? ఆ ఉప్రదవమును గురించి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి

اِنَّ اللهَ يَبْعَثُ لِهٰذِهِ الْاُمَّةِ عَلٰى رَأْسِ كُلِّ مِائَةِ سَنَةٍ مَّنْ يُّجَدِّدُ لَهَا دِيْنَهَا

**(అబూ దావూద్ సంపుటి 2 పేజి 241**

**కితాబుల్ ఫితన్ వ ఉసూలుల్ కాఫీ పుట 694)**

ప్రపంచములో అవతరించిన సందేశహరులందరు ఈ ఉపద్రవ వార్త ఇచ్చిన వారే. మార్గదర్శకుడు గాని, సంస్కర్త గాని రాకూడదా? ముస్లిములకు అంధకార, అన్యాయ ఊబి నుండి విముక్తి కలిగించుటకు ఆకాశము నుండి త్రాడును వేయకూడదా ? ప్రపంచ ప్రారంభము నుండి తమ దయానుగ్రహములను చూపిన అల్లాహ్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ తరువాత తమ దయానుగ్రహములను పెంచెను. (అతని దయాను గ్రహములు, కారుణ్యము అంతమైనవా? అల్లాహ్ ఒకప్పుడు దయామయుడై వున్నచో ముహమ్మద్ అనుచరుల కొరకు ఇంకను అధికముగా తమ దయానుగ్రహములను, కరుణను ప్రసాదించ వలెను). నిశ్చయముగా అతడు అట్టివాడే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు అపమార్గమునవలంభించినపుడు, అల్లాహ్ తమ వైపు నుండి సంస్కర్త, మార్గదర్శకున్ని పంపుచుండునని పవిత్ర ఖుర్ఆన్, హదీసులు సాక్ష్యమిచ్చుచున్నవి. దజ్జాల్ ఉపద్రవము పుట్టి, క్రైస్తవ మతము వ్యాపించి ఇస్లాం ధర్మము క్షీణించునట్లు అగుపడు, ముస్లిములు తమ

ధర్మమును వీడి ఇతర జాతులు వ్యవహార పద్ధతులనవలంభించు ఈ ప్రత్యేక కాలమందు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతిరూపం అవతరించి ఈ కాలమును సంస్కరించును. ఇతనిని గురించి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు నుడివిరి.

لَا يَبْقٰى مِنَ الْاِسْلَامِ اِلَّا اِسْمُهٗ وَ لَا يَبْقٰى مِنَ الْقُرْاٰنِ اِلَّا رَسْمُهٗ

**(మిష్కాత్ కితాబుల్ ఇల్మ్ అల్ ఫస్లుస్సాలిస్ పుట 37,**
**కన్జుల్ ఉమ్మాల్ సంపుటి:6 పుట:43)**

అనగా ఇస్లాం కేవలము నామమాత్రము మిగులును. ఖుర్ఆన్ లిపి మాత్రము మిగులును. ఇస్లాం కేవలము ఎక్కడా కానరాదు. ఖుర్ఆన్ ఎవరికి అర్థము కాదు.

ఓ సహోదరులారా! అహ్మదీయ సంఘ స్థాపన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారికి పూర్వం అవతరించిన ప్రవక్తల భవిష్యవాణుల ప్రకారము జరిగినది. ఈ కార్యమునకు మిర్జా గులాం అహ్మద్ గారి ఎన్నిక సరియైనది కాదనినచో తప్పు అల్లాహ్‌ది, మిర్జాగారి తప్పేమి ? కాని అల్లాహ్ సర్వజ్ఞుడు ఏ రహస్యమతనిలో దాగి వుండదు. సర్వకార్యములు వివేక పూరితములని భావించినచో హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ అలైహిస్సలాతు వస్సలాం ఎన్నికయే సరియైన ఎన్నిక అని, వీరిని అనుసరించిన గాని ముస్లిములు, ప్రపంచము బాగు పడదని భావించవలెను. వీరు తెచ్చిన సందేశము క్రొత్తదేమి కాదు. ప్రంచములో వినిపించిన, ముస్లిములు విస్మరించిన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశమే పవిత్ర ఖుర్ఆన్ తెలిపినది. ప్రపంచము నిర్లక్ష్యము చేసిన సందేశమే. ఆ సందేశము సర్వసృష్టిని

సృష్టించిన వాడే అల్లాహ్, అతనొక్కడే. అతడు మానవున్ని తమ అభిమానము, అభిమతము కొరకు పుట్టించెను. తమ గుణాల, స్వభావ ప్రకటన కొరకు ఇతనిని చేసెను. అతడిట్లనెను.

وَإِذْ قَالَ رَبُّكَ لِلْمَلٰٓئِكَةِ إِنِّيْ جَاعِلٌ فِي الْأَرْضِ خَلِيْفَةً۔

**(అల్ బఖరహ్ 2:31)**

అనగా ఆదం, అతని సంతానము అల్లాహ్ ప్రతినిధులు, ఖలీఫాలు, అది అల్లాహ్ స్వభావమును ప్రపంచము నందు చాటుటకు పుట్టించబడినది. అల్లాహ్ స్వభావము, గుణముల ప్రకారము తమ జీవితములు మలుచుకొనుట సర్వమానవుల కర్తవ్యము, తమ పనుల కొరకు ఒక ప్రతినిధి తమ అధికారిని, ఒక బానిస తమ యజమాని వైపు చూడునట్లు మానవుడు కూడ అల్లాహ్ మార్గదర్శనము పొందుటకు అతనితో అట్టిసంబంధ మేర్పరచు కొనుట అతని కర్తవ్యము. అన్ని విషయములలో అతని పైననే ఆధారపడి, అతనికి ప్రీతి పాత్రుడగుట మానవుని కర్తవ్యము. ఈ కర్తవ్యమునే పూర్తి చేయించుటకు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రపంచమునకు వచ్చిరి. ప్రపంచమును కాక్షించు వారిని ధర్మనిరతులుగా మార్చుట, ఇస్లాం ప్రేమను వారి హృదయముల యందు నాటుట, దుష్ట శక్తులు బహిర్గత అంతర్గత దాడులతో హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆధ్యాత్మిక సింహాసనము నుండి దింపుటకు తీవ్ర ప్రయత్నములు చేయు చున్నాయి. మరల వారిని దానిపై కూర్చొనబెట్టుట వారి అలైహిస్సలాం పని.

ఈ కార్యమును పూర్తిచేయుటకు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రప్రథముగా ముస్లిములకు ఆదేశాలు

బహిర్గతరూపమును, అంతర్గత సారాంశమును తెలిసికొనునంత వరకు ప్రగతి సాధించలేదను విషయమును తెలిపెను. దీని కొరకు వారు ఒక సంఘమును స్థాపించిరి. ధర్మమునకు ప్రాపంచక విషయముల కంటే ఎక్కువ ప్రాధాన్యత నిత్తునను షరతును బైఅతు ప్రతిజ్ఞ యందు పొందు పరిచెను. చీడ పురుగులవలె ముస్లిమును నాశనము చేయు విషయము కూడ ఇదే. ప్రపంచము వారి చేతి కందనప్పటికి వారు దాని వైపే పరుగిడుచుండిరి. ఇస్లాం ప్రగతి వారి దృష్టిలో రాజరిక ప్రాప్తి, ముస్లిములనబడు వారి విద్యా, వ్యాపార అభివృద్ధి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మానవులను సిసలైన ముస్లిములు గాక అసలైన ముస్లిములు చేయుటకు ప్రపంచమునకు వచ్చి వుండిరి. దాని నిర్వచనము పవిత్ర ఖుర్‌ఆన్ యందు ఇట్లు గలదు.

مَنۡ اَسۡلَمَ وَجۡهَهٗ لِلّٰهِ

(అల్ బఖరహ్ 2:113)

అనగా తమ సర్వస్వమును అల్లాహ్‌కు సమర్పించు కొనుము. తమ ప్రాపంచక అవసరాలను ధార్మిక అవసరాల అనుగుణముగా మార్చుకొనుట. ఇది సాధారణ విషయము కాదు. ఇతర ధర్మములకు, ఇస్లాంకు గల తేడ ఇదే. మీరు విద్యనభ్యసించకుము, వ్యాపారము చేయకుము, పరిశ్రమలు స్థాపించకుము, తమ ప్రభుత్వమును భద్రపరుచుకొనుటకు ప్రయత్నించకుమని ఇస్లాం ఆదేశించదు. అది కేవలము మానవుని దృష్టి కోణమును, ఆలోచనా సరళిని మార్చును. సర్వకార్య పరిష్కార మార్గాలు రెండు ఒకటి పొట్టుతో లోపలున్న పప్పును పొందుట. రెండవది పప్పును పొందుట. పొట్టుతో పప్పును పొందుగోరు

వాడు జయము నొందుట తప్పనిసరి కాదుకాని పప్పు పొందు వానికి పొట్టు కూడ లభించును. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం, అతని అనుచరుల కృషి ధర్మము కొరకే. కాని వారు ప్రాపంచక సుఖములు పొందక పోవుట సత్య దూరము. ధర్మము లభించువారి వెనుక ప్రపంచము బానిసగా వచ్చును. కాని ప్రపంచముతో ధర్మము పొందుట దుర్లభము. ఒకప్పుడు అది దొరకనే దొరకదు. ఒకప్పుడు మిగిలిన ధర్మము కూడ చేయి జారును. కనుక ప్రవక్తల పద్ధతి నవలంభించి అల్లాహ్ ఆదేశాలననుసరించి ధర్మమును పొందుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆదేశించిరి. వీరు వచ్చినప్పుడు ముస్లిములలో రెండు విధములైన ఉద్యమములుండేవి. ఒకటి ముస్లిములు బలహీనులైరి కనుక వారు ప్రాపంచక బలమును పొందుటకు ప్రయత్నించవలెను. రెండవది వీరి ఉద్యమము. అది మనము ధర్మమును శ్రద్ధతో అమలు చేసినచో అల్లాహ్ ప్రపంచమును తప్పక మనకు ప్రసాదించును.

ప్రార్థనా, ఉపవాస వ్రతములపై శ్రద్ధ చూపించి, మంచి వారిని ఘోషాలో నుండు స్త్రీల వలె చేయు సూఫీల ఉద్యమము వలె ఇదియునని కొందరు తప్పుగా భావించిరి. వీరీ విధముగా చేసినచో నిశ్చయముగా పప్పు పేరిట పొట్టును పొందు బోధన చేయు వారు. వీరిట్లు చేయలేదే. మానవుని మతిని పెంపొందించి, మెదడును ప్రకాశించి, తెలివిని చురుకుగా చేయుటకు ధర్మము అల్లాహ్ ప్రసాదించునని వారు బోధించిరి. నిజాయితీగా ధర్మమును పాటించు వానిలో ధర్మము నైతిక విలువలను, కార్యములు నశించు శక్తిని, త్యాగము, దానములు చేయు స్వభావమును పుట్టించునని వీరు బోధించిరి. మీరు ప్రార్థనలు సలుపుము, ఉపవాస వ్రతమునాచరించుము. హజ్ చేయుము. దానములు (జకాత్) చేయుము

కాని ఆ ప్రార్థనలు, ఆ ఉపవాస వ్రతము, ఆ హజ్, పవిత్ర ఖుర్ఆన్ చూపినట్లుండ వలెను పవిత్ర ఖుర్ఆన్ మిమ్ములను బింగిల్లు తీయుమని కోరుదు, మీరు ఉపవాసముండుమని గాని, నిరర్థకముగా తమ దేశమును విడుచుటకు గాని, తమ సంపత్తిని వ్యర్థపరచుటకు గాని కోరడము లేదు. ప్రార్థనను గూర్చి పవిత్ర ఖుర్ఆన్ ఇట్లు చెప్పెను.

اِنَّ الصَّلٰوۃَ تَنۡہٰی عَنِ الۡفَحۡشَآءِ وَالۡمُنۡکَرِ ؕ وَلَذِکۡرُ اللّٰہِ اَکۡبَرُ ؕ

وَاللّٰہُ یَعۡلَمُ مَا تَصۡنَعُوۡنَ

(అల్ అన్కబూత్ 29:46)

అనగా ప్రార్థన మీ నుండి దౌష్ట్యమును, నిరాకరణను దూరము చేయును. పవిత్ర ఖుర్ఆన్ తెలిపిన ఫలితము మీ ప్రార్థన నుండి రానిచో మీ ప్రార్థన, ప్రార్థన కాదు, ఉపవాస వ్రతమును గూర్చి పవిత్ర ఖుర్ఆన్ ఇట్లు నుడివెను.

لَعَلَّکُمۡ تَتَّقُوۡنَ

(అల్ బఖరహ్ 2:184)

అనగా మీ యందు ఉపవాస వ్రతమును నిర్ణయించ బడినది. మీరు ఉపవాస వ్రతము నాచరించినపుడు పై ఫలితము రానిచో మీరు ఉపవాస వ్రతము గాక ఉపవాసమును పాటింతురని తెలియును, మిమ్ము ఉపవాసమునకు గురి చేయు ఉద్దేశ్యము అల్లాహ్‌కు లేదు. హజ్ విషయమునందిట్లు నుడివెను. "ఇది తిరుగుబడు ఆలోచనలను ఆపి పరస్పర జగడములను రూపు మాపును, అనగా హజ్ తిరుగుబాటు దనమును, వ్యసన, దౌష్ట్యములను, కలహాలను దూరము చేయు సాధనము" దానము (జకాత్) ను గూర్చి ఇట్లనును.

خُذْ مِنْ اَمْوَالِهِمْ صَدَقَةً تُطَهِّرُهُمْ وَتُزَكِّيْهِمْ بِهَا

(అత్తౌబహ్ 9:103)

దానము వ్యక్తిత్వమును పరిశుద్ధ పరుచటకు హృదయము, ఆలోచనాలను పవిత్రతో నొసంగుటకు నిర్ణయించబడినది పై ఫలితములు రానిచో మీ దానము, మీ హజ్ కేవలము ప్రదర్శనములే, కనుక మీరు ప్రార్థన సలుపుము, ఉపవాస వ్రతమును నిర్వర్తించుము, దానములు చేయుము, హజ్ ఒనరించుము కాని వాటి ఫలితము వచ్చినపుడే అవి స్వీకరించ బడును. మీరు దౌష్ట్యము, నిరాకరణను తప్పించుము. అల్లాహ్‌కు భయపడుము. అబద్ధము, మోసము, దుర్మార్గము, జగడము నుండి దూరముండుము. వ్యక్తిగత, జాతీయ పరిశుద్ధత, హృదయ పవిత్రత మీకు లభించవలెను. ఈ ఫలితము గల వానిని నేను నా సంఘము లోని వాడు కాదని నిర్ధారింతురనిరి.

ఇతర ప్రార్థనల గురించి కూడ వారు ఫలితముపైనే అధిక దృష్టి సారించిరి. ఎందుకనగా సారాంశమును పొందుట అల్లాహ్ ఉద్దేశ్యము. ఇస్లాం ఏ ఒక్క ఆదేశము కూడా వివేకము లేనిది కాదని, అల్లాహ్ కనులను కనిపించదు కాని, హృదయమునకగుపడునని, అల్లాహ్‌ను చేతులతో స్పృశించలేము, కాని ప్రేమానురాగాలతో స్పృశించవచ్చునని పలికిరి. ధర్మ ఉద్దేశ్యము కన్నులు, చేతులను అదుపు చేయుట మాత్రమే కాదు. హృదయమును, ఆలోచనా సరళిని పరిశుద్ధ పరుచుకొని అల్లాహ్‌ను దర్శించు శక్తులుద్భవించి, అతనిని స్పృశించగలగి అతని పిలుపును వినవచ్చుననిరి. ఈ విషయములను సూచించుచూ ఇస్లాం ప్రగతి కొరకు వీరు ఒక క్రొత్త మార్గమును చూపెను. ఫలితముగా ఒక చిన్న పాటి

సంఘము, ప్రపంచము కంటే ధర్మమును ఎక్కువ ప్రాధాన్యతనిచ్చు సంఘము వెలసెను. ఇస్లాం ఆధ్యాత్మికాభివృద్ధికి, ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివసల్లం ఆధ్యాత్మిక ప్రభుత్వము కొరకు ప్రతి త్యాగము చేయుటకై సిద్ధమయ్యెను. ఎక్కడ ఒక చిన్న వ్యవస్థ, ఎక్కడ ముస్లిముల సమూహము? మీరిది ఆలోచించితిరా? ఇస్లాం ప్రచారము ప్రగతి కొరకు ఈ చిన్న వ్యవస్థ చేయు కృషిలోని సంఘము లేక నాలుగవ వంతు కూడ వీరి కంటే వేల రెట్లు అధికముగా నున్న ముస్లిములు చేయుచున్నారా? ఈ మార్పు ఎలా కలిగెను? అందువలనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అహ్మదీయులను ప్రపంచము కంటే ధర్మమునకే ప్రాధాన్యతనిమ్మని ఆదేశించి వుండిరి. ఈ సత్యము అహ్మదీయులకు తెలిసినపుడు వారి కర్మలు మరో విధముగా మారినవి. ఒక నిజమైన అహ్మదీయ ప్రార్థనా, ఒక సామాన్య ముస్లిము ప్రార్థనా కాదు. రూపమదే, వాక్యలవే కాని అహ్మదీ ప్రార్థన, ప్రార్థన నిమిత్తము సలుపును. అల్లాహ్‌తో సంబంధమును పెంచుటకు సలుపును. మిగిలిన వారు అల్లాహ్‌తో సంబంధ మేర్పరచుటకు ప్రార్థన చేయుదురా? అని ప్రశ్నించవచ్చు. నా సమాధానము ఎన్నటికి కాదు. దురదృష్టము ముస్లిముల లో ఇప్పుడు అల్లాహ్‌తో సూటి సంబంధము ఏర్పడదను భావము చోటు చేసికొనినది. అల్లాహ్ ఇప్పుడు దాసులతో మాటలాడడు. దాసుడు అల్లాహ్‌తో ఏ పని కూడ చేయించుకోలేడను భావన వారిలో ఉద్భవించినది. మీరే ఆలోచించుము. అప్పుడు ఆ శ్రద్ధ ఎలా పుట్టును. అల్లాహ్ సువార్తవాణి అవతరణను నిరాకరించుచున్నారు. అంతకు ముందు అల్లాహ్ సువార్తవాణి అవతరణను నమ్ముచారుండిరి ఇంతే కాదు అల్లాహ్ తమతో మాటలాడునను వారు కూడ లేక పోలేదు. కాని శతాబ్ది నుండి ముస్లిములు

పూర్తిగా అల్లాహ్ మాటలు అవతరించవని నమ్మి వున్నారు. ఇట్టి ప్రకటనను కొందరు ఉలమాలు అవిశ్వాసముగా నిర్ణయించిరి. అల్లాహ్ నాతో మాటలాడునని, నాతోనే కాదు నన్నునుసరించి నా అడుగుజాడలపై నడుచువాని, నా బోధన నమ్మి నా మార్గదర్శనమును స్వీకరించువానితో కూడ అల్లాహ్ మాట్లాడునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రపంచమునకు తెలిపిరి. నిరంతరము వారు అల్లాహ్ మాటలను ప్రపంచమునకు తెలియజేసిరి. తమ అనుయాయులను కూడ అల్లాహ్ ఈ వరముల ప్రాప్తికి ప్రయత్నించుమని ప్రోత్సహించిరి. ఒక ముస్లిం అయిదు సమయములు అల్లాహ్‌తో ఇట్లు ప్రార్థించును.

اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۙ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ ۙ

**(అల్ ఫాతిహా 1:6,7)**

అనగా ఓ అల్లాహ్! మమ్ము సత్పదము చూపుము. నీవు అవతరింప జేసిన వారి మార్గము. అనగా పూర్వపు ప్రవక్తలు. ఇతని ఈ యాచన శాశ్వతముగా వ్యర్థమయ్యేదేనా? ఇది సాధ్యమా? అల్లాహ్ పూర్వపు ప్రవక్తల కొరకు తెరిచిన మార్గము తెరువడా? పూర్వపు ప్రవక్తలతో మాట్లాడినట్లు ఇప్పుడు ఎవరితో కూడ మాట్లడడా? ఇది సంభవమా? ఈ విధముగా వీరు ముస్లిముల హృదయములలో పేరుకొని పోయిన భావాలను దూరము చేసెను. ప్రతి అహ్మది అని కాదు గాని హజ్రత్ మసీహ్ మవూద్ అలైహిస్సలాం ఉద్దేశ్యమును పూర్తిగా అర్థము చేసికొనినవాడు కర్తవ్యముగా గాక అల్లాహ్‌తో ఏదో ఒకటి పొందుటకు, ఒక నవీన సంబంధమేర్పరచు కొనుటకు ప్రార్థన చేయును. ఇట్టి వాని ప్రార్థన, ఇతరుల ప్రార్థన సమానము గాదని తెలిసి పోవునని నేను చెప్పక మానను. అల్లాహ్‌తో

సంబంధ మేర్పరచు విషయములో వీరు ఇదియుననిరి. నా దావాను నమ్ముటకు అల్లాహ్ చాలా నిదర్శనములు చూపెను. నిదర్శనములను గురించి ఆలోచించుమని నేనడను కాని మీరవసరము లేదని గాని, మా తెలివి తప్పుడు నిర్ణయము చేయునేమో నని గాని, అవకాశము లేదని గాని మీరు భావించినచో మీరు నా కొరకు అల్లాహ్‌తో ప్రార్థించుము. ఇతడు సత్యవాది అయినచో మాకు మార్గము, అసత్యవాది అయినచో మాకు ఇతని నుండి దూరము చేయుము అని మార్గదర్శనమును యాచించుము. ఎవరేని నిర్మల హృదయముతో పక్షపాత రహితముగా కొన్ని రోజులు ఈ విధమైన ప్రార్థన చేసినచో అల్లాహ్ తప్పక అతనికి సత్యము తెలిపి మార్గదర్శనము చేయును. ఇట్టి ప్రయత్నము చేసి అల్లాహ్‌తో జ్ఞానము పొందిన వారు వందలు, వేల సంఖ్యలో గలరు. ఇదొక గొప్ప నిదర్శనము. మానవుడు తమ నిర్ణయములో తప్పు చేయగలడు గాని అల్లాహ్ తమ మార్గదర్శనములో తప్పు చేయలేడు గదా! తన సత్యమును గుర్తెరుగుటకు ఈ విధమైన నిర్ణయ పద్ధతిని ప్రవేశ పెట్టు ఈ వ్యక్తికి తమ సత్యముపై ఎంత నమ్మకము గలదో ఊహించుము. ఒక అసత్యవాది తమను గురించి అల్లాహ్‌ను అడుగుమని అనగలడా? ఒక అసత్యవాది ఈ విధమైన నిర్ణయము నా వైపే అగునని భావించగలడా? అల్లాహ్ వైపు నుండి లేని వాడు ఇట్టి నిర్ణయ పద్ధతినవలంభించినచో తమకు విరుద్ధముగా తాను డిగ్రి జారిచేయు వాడగును. తమ కాళ్ళపై తాను గొడ్డలి వేసికొనిన వాడగును. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సదా ప్రపంచము ముందు "నేను వేల సంఖ్యలో నిదర్శనములు గలిగి వున్నాను. ఈ నిదర్శనములు మిమ్ము తృప్తి పరచనిచో నాది గాని, నావ్యతిరేకులది గాని వినకుము. అల్లాహ్ సన్నిధిలో నేను

సత్యవాదినో, అసత్యవాదినో తెలుసుకొనుటకు యాచించుము. అల్లాహ్ నన్ను అసత్యవాదిననినచో నిస్సందేహముగా నేను అసత్యవాదిని. అల్లాహ్ నన్ను సత్యవాది అని నిర్ణయించినచో నన్ను మీరు స్వీకరించకుండా నిరాకరించుటకు గల కారణమేమి?

ఓ సోదరులారా! సరియగు నిర్ణయ పద్దతిదే. వేల మంది దీని నుండి లాభము పొందిరి. ఈ నిర్ణయ పద్ధతి నవలంభించు వారందరు దీని నుండి లాభము పొందగలరు. వీరు భావించు ప్రపంచము కంటే ధర్మ ప్రాధాన్యత వివేకము ఈ నిర్ణయ పద్ధతి యందు గలదు. ప్రపంచ వస్తువులను చూపించుటకు కన్నులు, అర్థము చేసుకొనుటకు తెలివి, వస్తువులను చూపించుటకు సూర్యుడు, నక్షత్రములు పుట్టించిన అల్లాహ్ ఆధ్యాత్మిక మార్గదర్శనము చూపుటకు ఏదేని మార్గము నిర్ణయించక పోవడము సంభవమా? అనివారు పలికిరి. నిశ్చయముగా ఎవరేని అతనిని ఆధ్యాత్మిక వస్తువులను చూచుకోరికను వెల్లడించినచో అల్లాహ్ అతని కొరకు మార్గము చూపును. స్వయముగా అతడు పవిత్ర ఖుర్ఆన్ నందు ఇట్లు నుడివెను.

وَالَّذِيْنَ جَاهَدُوْا فِيْنَا لَنَهْدِيَنَّهُمْ سُبُلَنَا

**(అల్ అన్కబూత్ 29:70)**

అనగా "మమ్ము కలియుటకు ఎవరు ప్రయత్నింతురో వారికి మేము తప్పక మార్గము చూపింతుము".

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం. ధర్మమునకు ప్రపంచము కంటే ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చు పద్ధతిని తమ సంఘమునకే గాక తమను నిరాకరించు వారికి కూడ చూపిరి. మన అల్లాహ్ జీవము

గలవాడు. ప్రపంచ, ధర్మ సంబంధమైన మొత్తము కార్యములు నడుపువాడతడే. అతనితో ఎక్కువ సంబంధమేర్పరచుకొని అతని సామీప్యమునకు చేరుట ఒక నిష్కాపరుని కర్తవ్యము. మార్గదర్శనము పొందని వాడు అల్లాహ్‌తోనే సహాయము, జ్ఞానము పొంది సత్యమును కనుగొనుట అనివార్యము. ప్రపంచమును సంస్కరించుట, సర్వ మానవులను అల్లాహ్ దరి చేర్చుట, అల్లాహ్ కలయికతో నిరాశపడిన వారి హృదయములలో అతని కలయిక నమ్మకమును కలిగించుట, మోసెస్ ఏసు క్రీస్తు, ఇతర ప్రవక్తల కాలము నందు జీవించు మానవుల విధానమును తెలుపుట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కార్యము, సందేశము.

ఓ సోదరులారా! ప్రాచీన గ్రంథములు చదివి చూడుము. తమ పూర్వీకుల చరిత్ర చదివి చూడుము. వారి జీవతములు ప్రపంచ కాంక్షలు గలవిగా ఉండేవా? వారి కార్యములు కేవలము ప్రపంచ యుక్తులతో నడిచేవా ? అల్లాహ్ ప్రీతిని పొందుటకు వారు దినరాత్రులు ఏడ్చువారు. కృతార్థులగువారు అల్లాహ్ మహిమలకు, సంకేతములకు భాగస్వాములగు వారు ఈ జీవితమే వారికి ప్రత్యేకత నొసంగేది. కాని ఈ కాలమునందు హిందువులు, క్రైస్తవులు, ఇతర జాతులకంటే ముస్లిములకు గల ప్రత్యేకత ఏమి? ఇట్టి ప్రత్యేకత లభించనిచో ఇస్లాం అవసరమేమి? ప్రత్యేకత గలదు. ఇది నిజము. కాని ముస్లిములు దానిని విస్మరించిరి. ఆ ప్రత్యేకత ఏమనగా ఇస్లాం నందు అల్లాహ్ సందేశము సదా వచ్చు చుండును. అల్లాహ్‌తో నేరుగా సంబంధ మేర్పరచు కోవచ్చును. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం శుభములనగా ఇదే గదా! వారి శుభములనగా బి.ఏ. లేదా ఎమ్.ఏ. ఉత్తీర్ణులగుట కాదు గదా! ఒక క్రైస్తవుడు బి.ఏ. లేదా ఎమ్.ఏ.

ఉత్తీర్ణుడు కాడా? వారి శుభములనగా మనము ఒక పెద్ద పరిశ్రమను స్థాపించి నడిపించుట కూడ కాదుగదా! ఒక క్రైస్తవుడు లేదా హిందువు గాని, సిక్కు గాని ఇట్టి పరిశ్రమను స్థాపించలేడా? నడుపలేడా? మనము ఒక గొప్ప వ్యాపార వ్యవస్థను స్థాపించి ఇతర దేశాలకు కూడా వ్యాపార వస్తువులను పంపుట కూడ కాదు గదా! ఇవి హిందువులు, క్రైస్తవులు, యూదులు కూడ చేయడం లేదా? రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం శుభములనగా మానవుడు వారి ద్వారా అల్లాహ్‌తో నేరుగా సంబంధ మేర్పరచుకొనుట, మానవుని హృదయము అల్లాహ్‌ను చూడుట, అతని ఆత్మ ఇతనితో ఏకమగుట, అతడు అతని మృధుమధురమైన సందేశము వినుట, అతని కొరకు అల్లాహ్ తాజా సంకేతములు, సూక్తులు బహిర్గతమగుట మాత్రమే. ఒకడు ఇవి ముహమ్మద్ రసూలుల్లాహ్ సలల్లాహు అలైహి వసల్లం బానిసత్వము లేనిదే ప్రపంచము నందు పొందలేడు. ఈ విషయము నందే ముహమ్మద్ రసూలుల్లాహ్ సలల్లాహు అలైహి వసల్లం అనుయాయులు ఇతర జాతుల కంటే ఉత్తములు. ఈ వైపే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ముస్లిముల శ్రద్ధను మళ్ళించిరి. కనుమరుగైన ఈ ముత్యము అల్లాహ్ నాకిచ్చెనని, పనికిరాదని విడిచి పెట్టిన ఈ సంపత్తిని నాకు ప్రసాదించెనని, ఇదంతయు నాకు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా, వారి విధేయత వలననే లభించెనని, నీకీస్థానమును వారి శుభములే కలిగించినవని తమను నిరాకరించు వారి ముందు ప్రకటించిరి. ఇవిగాక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గొప్ప కార్యములనేకములు చేసిరి, కాని ఇవన్నియు రెండవ స్థానము నాక్రమించు కార్యములు, ధర్మమునకు లౌకికము కంటే ఉత్తమ స్థానము ఇప్పించుటకు, లౌకికముపై ఆధ్యాత్మిక

విజయము కలిగించు కార్యములు అసలైనవి. నిశ్చయముగా ఇతర ధర్మములను ఈ మార్గము నుండే ఇస్లాం గెలుచును. మేము ఫిరంగులతో తుపాకులతో దేశ రక్షణ కూడ చేయుదుము. ఈ ఆయుధాలతో మనము కొంత శత్రువులను జయింతుము కూడ కాని మొత్తము ప్రపంచమును గెలుచు మార్గము హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం చూపించిన ఆధ్యాత్మిక మార్గమిదే. ముస్లిము, ముస్లిమైనప్పుడు, అతడు ధర్మమునకు ప్రపంచముకంటే ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చినప్పుడు అతడు ఆధ్యాత్మిక విషయమలకు లౌకిక విషయముల కంటే ఎక్కువ ఆధిక్యత నొసంగినప్పుడు పాశ్చాత్య జాతుల ద్వారా మన దేశము నందు వ్యాపించిన ఐశ్వర్యముతో నిండిన జీవితము దానికంతట అదే మాయమగును. ఒకరి ప్రోద్బలముతో గాక మానవుడు తమ ఆత్మ కోరిక మేర వ్యసనములను వీడి నిరాడంబర జీవిత బ్రతుకసాగును. అతని మాటలలో ప్రభావ మేర్పడును. అతని ఇరుగు పొరుగు వారు అతనితో ప్రభావితులై అతనిని అనుసరింతురు. క్రైస్తవులు, హిందువులు మక్కావాసుల వలె

لَوْ كَانُوْا مُسْلِمِيْنَ

"లౌ కానూ ముస్లిమీన"

**(అల్ హిజ్ర్ 15:3)**

అనగా తాము కూడ ముస్లిములైనా ఎంత మంచిగా ఉండేదనుట ప్రారంభింతురు. రానురాను మక్కావాసుల వలె ఈ వాక్యము కార్యసిద్ధి దాల్చును. వారందరు ముస్లిములగుదురు. కారణము ఎవడు కూడ ఒక మంచి నుండి అధిక సమయము వరకు దూరముండలేడు గదా! మొదలు శ్రద్ధ ఉద్భవించును. తరువాత ఆశ కలుగును, ఆశ ప్రయత్నముగా మారును. తుదకు మానవుడు ఆ విషయము వైపు ఆకర్షింపబడును.

ఇప్పుడు జరుగునదదే. ముందు ముస్లిముల హృదయములలో ఇస్లాం ప్రవేశించును. వారి అణువు అణువులో వ్యాపించును. ముస్లిములు కాని వారు స్వయముగా ఇట్టి ముస్లిములను అనుసరించుటకు సిద్ధమగుదురు. అప్పుడు ముస్లిములతో ప్రపంచము నిండి పోవును. ఇస్లాం వ్యాపించును, జయించును.

ఓ సోదరులారా! ఈ చిన్న పాటి వ్యాసమునందు అహ్మదీయ సందేశపు అంశాలన్ని గాని, నిదర్శనముల వివరణ గాని నేనివ్వలేను. సంక్షిప్త రూపములో అహ్మదియ్యత్ ఉద్దేశ్యము, అవసర విషయములు మీ ముందు వివరించ గలిగినాను. ధార్మిక ఉద్యమములు కేవలము లౌకిక సాధనములనవలంభించి జయము నొందలేవు. దీనిని శ్రద్ధగా చదివి ఆలోచించుము. ఆదం అలైహిస్సలాం మొదలుకొని ఈ కాలము వరకు ధార్మిక ఉద్యమములు వ్యక్తి ప్రచారము త్యాగముల వలననే సదా గెలిపొందినవి. ఇంతవరకు సాధ్యము కానిది ఇప్పుడు కూడ కానేరదు. ఇంత వరకు అల్లాహ్ సందేశములు ప్రపంచము నందు వ్యాపించినవో వాటి ద్వారానే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశము ప్రపంచము నందు వ్యాపించును. కనుక తమ ప్రాణాలు, తమ సంతానములు, తమ కుటుంబము, తమ జాతులను గ్రహించి తమ దేశముపై దయతలచి అల్లాహ్ సందేశమును చదివి అర్థము చేసికొని గ్రహించుటకు ప్రయత్నించు మనవి. ఇట్లు జరిగినచో అల్లాహ్ కరుణ ద్వారములు మీ కొరకు తెరువ బడును. ఇస్లాం ప్రగతి కుంటుబడదు. మనము చేయు కార్యములనేకములు. మేము మీ రాకకు ఎదురు చూచు చున్నాము. అల్లాహ్ నొసంగు ప్రగతి మహిమలకే గాక ధర్మ ప్రచారముతో కూడ ముడిపడి వున్నది. మీరు మాతో కలిసి ఈ బరువు బాధ్యతలను

పూర్తి చేయండి. ఇస్లాం ప్రగతి కొరకు ఈ బరువు మోయుట అత్యవసరము. త్యాగము, నిస్వార్థత, అపనింద, పరిహాసము మొదలగు విషయములు ఈ మార్గము నందు గలవు. వీటిని దృష్టియందుంచు కొనక తప్పదు. కాని అల్లాహ్ మార్గమునలభించు మరణమే నిజమైన జీవితమును ప్రసాదించును. ఈ మరణ కోరిక లేని వాడు అల్లాహ్ దరి చేర లేడు. ఈ మరణము రానిదే ఇస్లాం ప్రగతి కూడ అసాధ్యము. ఇస్లాం జయమును సాధించలేదు. సాహసించుము. ఈ మరణపాత్రను త్రాగివేయుము. ఇట్లు చేసితిరేమి మన మరణముతో ఇస్లాం జీవించును. ముహమ్మద్ రసూలుల్లాహ్ సలల్లాహు అలైహి వసల్లం ధర్మము మరల చిగురించును, ఫలించును. ఈ మరణమును మనమవలంభించినచో మనము కూడ మన ప్రియుని సన్నిధిలో శాశ్వత జీవితము గడుపు వారగుదుము. *"అల్లాహుమ్మ ఆమీన్".*

*(అనగా ఓ అల్లాహ్ మా ప్రార్థనను అంగీకరించుము)*

*మీ శ్రేయోభిలాషి*

మిర్జా మహ్మూద్ అహ్మద్

ఇమాం అహ్మదియ్య సంఘం

27 అక్టోబర్ 1948

(అల్ ఫజల్ పత్రిక 6 నవంబర్ 1948)

# ఉపదేశము పొందు (బైఅత్) ప్రతిజ్ఞ

## హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్

ఖలీఫతుల్ మసీహిహ్ అల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా
బినస్రిహిల్ అజీజ్ (ఐదవ ఉత్తరాధికారి)

అస్సలాము అలైకుం వ రహ్మతుల్లాహి వబరకాతుహు

బైఅత్ ప్రతిజ్ఞ పత్రమును లిఖిత పూర్వకంగా పూరించి సంతకము చేసి సమర్పించు చున్నాను. నన్ను అహ్మదియ్యా ముస్లిం సంఘము నందు చేరుటకు సమ్మతించి, నా కొరకు ప్రార్థించ మనవి.

اَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَاَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

اَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَاَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

అనగా అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవము లేదని, అతని కెవరు భాగస్వాములు లేరని నేను సాక్ష్యమిచ్చుచున్నాను. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని దాసులు, ప్రవక్త అని నేను సాక్ష్యమిచ్చుచున్నాను.

ఈ రోజు నేను మస్రూర్ అహ్మద్‌తో బైఅత్ చేసి (ఉపదేశము పొంది) అహ్మదియ్యా ముస్లిం సంఘము నందు చేరుచున్నాను. హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ అని నా ప్రగాఢ విశ్వాసము. హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సలల్లాహు అలైహి వసల్లం అందించిన శుభవార్త ప్రకారము హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాంను ఇమాం మహ్దీ, మసీహ్ మౌవూద్ గా స్వీకరింతును. మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పొందు పరచిన పది బైఅత్ షరతులను పాటింతునని వాగ్దానము చేయుచున్నాను. ప్రపంచము కంటే ధర్మమునకే ప్రాధాన్యతనిత్తును. అహ్మదియ్యా ఖిలాఫత్‌తో సదా

సత్సంబంధాలు కలిగి వుందును. ఖలీఫతుల్ మసీహ్‌గా మీరు ఆదేశించు సరియైన, ధర్మబద్ధమైన మొత్తము ఆదేశములను నిర్వర్తించుటకు ప్రయత్నింతును. ఇన్షా అల్లాహ్

اَسْتَغْفِرُ اللهَ رَبِّيْ مِنْ كُلِّ ذَنْبٍ وَّاَتُوْبُ اِلَيْهِ

اَسْتَغْفِرُ اللهَ رَبِّيْ مِنْ كُلِّ ذَنْبٍ وَّاَتُوْبُ اِلَيْهِ

اَسْتَغْفِرُ اللهَ رَبِّيْ مِنْ كُلِّ ذَنْبٍ وَّاَتُوْبُ اِلَيْهِ

అనగా నా పాపముల క్షమాపణ కొరకు అల్లాహ్‌ను యాచింతును. అతడు నా ప్రభువు అతనినే మోకరిల్లుతును.

رَبِّ اِنِّيْ ظَلَمْتُ نَفْسِيْ وَاعْتَرَفْتُ بِذَنْبِيْ فَاغْفِرْ لِيْ ذُنُوْبِيْ فَاِنَّهٗ لَا يَغْفِرُ الذُّنُوْبَ اِلَّا اَنْتَ

అనగా ఓ నా ప్రభువా! నా ప్రాణాలకు అన్యాయము చేసితిని నా పాపములను అంగీకరింతును. నా పాపములను క్షమించుము. నీవు తప్ప మరొకడు క్షమించువాడు లేదు. ఆమీన్!

| సం. | పేరు | తండ్రి పేరు | జాతి | వయస్సు | నివాసము | సంతకం |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |

## అహ్మదియ్యా సంఘములో ప్రవేశించుటకు

## పది బైఅత్ నిబంధనలు

### హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం

**1.** సమాధి అయ్యే వరకు 'షిర్క్' (అల్లాహ్‌కు భాగస్వాములు చేయుట) నుండి దూరముగా నుందునని బైఅత్ చేసిన వాడు ప్రతిజ్ఞ చేయవలెను.

**2.** అబద్ధము, వ్యభిచారము, చెడుచూపు, ప్రతి దుష్కార్యము, దౌర్జన్యము, అన్యాయము, అవినీతి, ఉపద్రవము, ఎదురు తిరుగుదనము, ప్రతి వ్యసనము మొదలగు దుష్కార్యములకు దూరముండి కామోద్రేకాలకు లొంగక వుండును.

**3.** అల్లాహ్ అతని ప్రవక్త ఆదేశాల మేరకు క్రమబద్ధముగా ఐదు సమయముల ప్రార్థనలు (నమాజ్) సలుపును. సాధ్యమైనంత వరకు తహజ్జుద్ ప్రార్థన సలుపుటకు, నబియే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పై దురూద్ పంపుటకు, ప్రతి రోజు తమ పాపముల క్షమాపణ యాచించుటకు, సంసిద్ధుడై సహృదయముతో అల్లాహ్ వరములను స్మరించుచు, ప్రశంసించుచు, స్తుతించుచు ప్రతి రోజును గడుపును.

**4.** అల్లాహ్ ప్రాణులను సాధారణముగా, ముస్లిములను ప్రత్యేకముగా కామోద్రేకములకు లోనై నాలుకతో గాని, చేతులతో గాని, మరే విధముగా గాని పీడించడు.

**5.** సుఖ దుఃఖాలలో, ఇబ్బందులలో, సౌభాగ్యములో ఆపదలలో గాని, జీవిత ఒడుదొడుకులలో గాని, అల్లాహ్‌నే నమ్ముకొని అతని ఇష్టానుసారము జీవించును. అతని మార్గము నందు అవమానము, కష్ట నష్టములకు సిద్ధమైవుండి, ఆపదలు సంభవించినపుడు వెనుకాడక ముందుకు సాగును.

**6.** ఇస్లాం విరుద్ధ ఆచార వ్యవహారములకు దూరముగా నుండి పవిత్ర ఖురాన్ ఆదేశాలను పూర్తిగా పాటించును. అల్లాహ్ ప్రవక్త ఆదేశాలను తమ జీవిత సూత్రాలుగా చేసికొనును.

**7.** అహంకారము, గర్వమును పూర్తిగా వీడి, వినయ విధేయత, సత్‌ప్రవర్తన, సహనము దీనత్వమునవలంభించి జీవించును.

**8.** తమ ప్రాణము, సంతతి, సంపత్తి, ప్రీతి పాత్రుల కంటే ధర్మమును, ధర్మ గౌరవ మర్యాదలను ఎక్కువగా అభిమానించును.

**9.** అల్లాహ్ ప్రీతి కొరకు, అల్లాహ్ సృష్టించిన ప్రాణుల ఎడల సానుభూతి కలిగి వుండును. అల్లాహ్ ప్రసాదించిన బహుమతుల, శక్తుల ద్వారా సాధ్యమైనంత వరకు మానవాళికి లాభము చేకూర్చును.

**10.** కేవలము అల్లాహ్ ప్రీతి కొరకు నాతో సోదర భావము కలిగి మరణించు వరకు వినయ విధేయతను ప్రదర్శించును. ఈ బాంధవ్యము ఇతర బంధాలలో కానరాని విధముగా ఉన్నత స్థాయి నందుకొని వుండును.

**ఇష్తిహార్ తక్మీలె తబ్లీఘ్**
**12 జనవరి 1889 క్రీ.శ**